teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్ రెడ్డి

ప్రచారానికి ఏడు రాష్ట్రాల నుండి రేవంత్ కు ఆహ్వానాలు

.. వివరాలు 2లో



ములుగు | సంపుటి : 02 | సంచిక : 345 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 18 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల
# కళ్యాణోత్సవం

- మూహూర్త సమయానికి సీతమ్మ మెడలో రామయ్య పుస్తె
- అంగరంగ వైభవంగా భద్రాద్రి రాముడి కళ్యాణం
- కళ్యాణోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రులు, ప్రముఖులు
- భక్తి పారవశ్యంలో భక్త జనం

భద్రాచలం, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తైంది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల





## ఫోన్ టాప్పింగ్ పై స్పందించిన మాజీ గవర్నర్ తమిళిసై

తన ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైనట్లు ఆరోపణలు

.. వివరాలు 2లో

## ఆధిలోనే ఆగిపోయిన
# "ఎక్సైజ్" భవన నిర్మాణం

భవన నిర్మాణం కాకుండానే చేతులెత్తేసిన కాంట్రాక్టర్

**నాలుగు ఏళ్ల కాలంలో జరిగింది 12 పిల్లర్ల పనే..!**

- స్థలం కేటాయించి 7ఏళ్ళు గడుస్తున్నా పట్టింపు కరువు
- ప్రతీ నెలా అద్దె 4745తో ఏడేళ్లుగా 3లక్షలు ఖర్చు
- నిధులు లేవంటూ నిరాశ వెలుబుచ్చుతున్న అధికారులు
- స్థానిక శాశన సభ్యుల చొరవ అవసరం లేకపోలేదు

తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనం

హన్మకొండ జిల్లా పరిధి పరకాల పట్టణ కేంద్రంలో గత కొన్నేళ్లుగా ఓ ప్రభుత్వ కార్యాలయానికి సంబందించిన భవన నిర్మాణం ఆదిలోనే ఆగిపోయి నిర్మాణ పూర్తికి శకునం కలిసిరావడం లేదు.

పరకాల, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): వివరాలు పరిశీలిస్తే.. పరకాల పట్టణ కేంద్రంలో 2018లో ఎక్సైజ్ పోలీస్ ప్రభుత్వ కార్యాలయ సొంత భవనానికి స్థలం కేటాయించడం జరిగింది. కాగా ఈ భవన నిర్మాణానికి సంబందించి 2019లో ఓ కాంట్రాక్టర్ కి 40లక్షల వ్యయంతో పనులు అప్పగించారు సంబంధిత అధికార విభాగ శాఖ. 2019 సం.లో ప్రారంభమైన

మిగతా 2 లో





# ఓటుకు నోటు కేసు సుప్రీం కోర్టులో నేడు విచారణ

- చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పిటిషన్ దాఖలు
- మనోళ్లు బ్రీఫ్డ్ వాయిస్ చంద్రబాబుదేనని నిర్ధారించిన ఫోరెన్సిక్
- సాక్ష్యాలు ఉన్నా విచారణ ఆలస్యం కావడం తప్పుడు సంకేతాలు అందిస్తుంది
- మీడియాతో సమావేశంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి వాఖ్యలు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): గురువారం సుప్రీం కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ జరగనుంది. ఈ కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు న్యాయవాది సిద్దార్థలుత్రా గత విచారణలో వాయిదా కోరారు. జస్టిస్ సుందరేష్, జస్టిస్

మిగతా 2 లో



## మావోయిస్టులను దేశం నుంచి నిర్మూలిస్తాం : అమిత్ షా

రాబోయే కాలంలోనూ మావోయిస్టులపై ఆపరేషన్లు కొనసాగుతాయ్

.. వివరాలు 2లో

## లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ప్రారంభంకానున్న
# కీలక ఘట్టం

దేశం మొత్తంలో ఏడు దశలలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగో దశలో జరగనున్న ఎన్నికలు




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక ఘట్టం గురువారం (ఏప్రిల్ 18) ప్రారంభం కానుంది. దేశంలో మొత్తం ఏడు దశలలో లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో

మిగతా 2 లో



## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్దమవుతున్న బీఆర్ఎస్

- రాష్ట్ర స్థాయి నేతలు సమావేశం కానున్న కేసీఆర్
- వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడ్డ బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మిగతా 2 లో

## ఎన్నికల కొడ్ వల్ల రైతు బంధు, రుణమాఫీ ఇవ్వలేకపోయాం

- కోడ్ ముగిశాక అన్ని హామీలు నెరవేరుస్తాం
- పునాదులతో సహ లేపేస్తామని బీఆర్ఎస్ కు స్ట్రాంగ్ వార్నింగ్
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కొడ్ వల్ల రైతు బంధు, రుణమాఫీ ఇవ్వలేకపోయామని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక అన్ని హామీలు నెరవేరుస్తామని

మిగతా 2 లో



మరోసారి ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

రాష్ట్రంలో రాగల మూడు రోజులు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచనలు

## ఫోన్ ట్యాపింగ్ పై స్పందించిన మాజీ గవర్నర్ తమిళిసై

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడుస్తోంది. ఇందులో సినిమా సెలబ్రిటీల నుంచి, ప్రముఖ రాజకీయ నాయకుల వరకు అందరూ ఉన్నారు. తాజాగా ఈ వ్యవహారానికి సంబంధించిన కీలక విషయాలు బయటకు వస్తుండటంతో ఒక్కొక్కరుగా బాధితులు మీడియా ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ స్పందించారు. తెలంగాణలో తాను గవర్నర్ గా పనిచేసే సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైనట్లు ఆరోపించారు. దీనిపై 2022 లో తాను స్పందించాను కానీ అప్పుడు నేను రాజకీయాలు చేస్తున్నాన్నట్లు ప్రభుత్వం తన ఆరోపణలను తోసిపుచ్చింది. గతంలో తాను చెప్పిందే ఇప్పుడు నిజమవుతుందని తమిళిసై ఓ మీడియా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. గతంలో తెలంగాణ గవర్నర్ ఉన్న ఆమె పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గవర్నర్ పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆమె సౌత్ చెన్నై నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

## మావోయిస్టులను దేశం నుంచి నిర్మూలిస్తాం : అమిత్ షా

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలోనే మావోయిస్టులను దేశం నుంచి నిర్మూలిస్తుందని కేంద్రం హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 29 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు, మావోయిస్టులపై ఎడతెగని పోరాటం సాగిస్తోందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో కూడా మావోయిస్టులపై ఆపరేషన్లు కొనసాగుతాయని, ప్రధాని నాయకత్వంలో అతి తక్కువ కాలంలోనే భారత్ నుంచి మావోయిస్టులను నిర్మూలిస్తామని నిశ్చయంగా చెబుతున్నానని అమిత్ షా అన్నారు. మూడు నెలల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 80 మందికి పైగా మావోయిస్టులను నిర్మూలించామని, 2019 నుంచి ఇప్పటి వరకు 250 క్యాంపులు ఏర్పాటు చేశామని, భద్రతను పటిష్టపరిచామని చెప్పారు. మంగళవారం రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టులతో పాటు 29 మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో ఒకే ఎన్‌కౌంటర్‌లో ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టుల మరణించడం ఇదే తొలిసారి. 2024 నుంచి బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలు జరిపిన ఎన్ కౌంటర్లలో 79 మంది మావోలు మరణించారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## మరోసారి ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉంటోంది. పలు జిల్లాల్లో వడగాలులు వీస్తున్నాయి. దీంతో ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బయట తిరగాలంటేనే భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడు రోజులు 2 నుంచి 3 డిగ్రీ సెంటిగ్రేడ్‌ల వరకు అధిక ఉష్ణోగ్రత్తలు నమోదయ్యే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బుధ, గురు, శుక్రవారాల్లో పలు జిల్లాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ వడగాలులు వీచనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. గురువారం నుంచి కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని ఐఎండీ పేర్కొంది. ఈ జిల్లాలకు వాతావరణశాఖ అధికారులు మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు ప్రజలెవరూ బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో రావాల్సి వస్తే, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. డీహైడ్రేట్ బారిన పడకుండా ఉండేందుకు పళ్లరసాలు, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరోవైపు ద్రోణి ఒకటి దక్షిణ విదర్భ నుంచి మరాఠ్వాడ, ఉత్తర అంతర్గత కర్ణాటక నుంచి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోందని ఐఎండీ పేర్కొంది. ద్రోణి మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతోందని స్పష్టం చేసింది. నేటి నుంచి మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ప్రారంభంకానున్న కీలక ఘట్టం

మొదటి పేజీ తరువాయి

నాలుగో దశలో ఎన్నికలు జరపనున్నట్టుగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికకు ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ స్థానాలతో పాటు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ముఖ్యమైన తేదీలు. గురువారం ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే వారు ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు అవి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. ఇక, ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన చేపట్టనుండగా ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఆ తర్వాత ఎన్నికల అధికారులు ఆయా స్థానాల్లో బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను వెల్లడిస్తారు. ఇక, మే 13న పోలింగ్ జరగనుండగా పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు అంటే మే 11 సాయంత్రం 6 గంటలతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఇక, జూన్ 4 వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడికానున్నాయి.

**ముఖ్యమైన తేదీలు**

- ఎన్నికల నోటిఫికేషన్ – ఏప్రిల్ 18
- నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ– ఏప్రిల్ 25
- నామినేషన్ల పరిశీలన– ఏప్రిల్ 26
- నామినేషన్ల ఉపసంహరణకు గడువు– ఏప్రిల్ 29
- పోలింగ్ తేదీ– మే 13
- ఓట్ల లెక్కింపు – జూన్ 4

ఇటు తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారన్ని ముమ్మరం చేశాయి. ఆయా స్థానాలకు పోటీ చేయనున్న అభ్యర్థుల ప్రకటనను కూడా ప్రధాన పార్టీలు దాదాపుగా పూర్తి చేశాయి. దీంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు చాలా మంది మంచి ముహుర్తాల కోసం చూస్తున్నారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉప ఎన్నిక స్థానానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అభ్యర్థులను ప్రకటించాయి. 17 లోక్‌సభ స్థానాలకు బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్ మాత్రం 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా మరో మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఎంఐఎం విషయానికి వస్తే హైదరాబాద్ నుంచి ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేయనున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షతన ఆ పార్టీ నేతలు సమావేశం కానున్నారు. ప్రతిపక్ష పార్టీగా అవతరించిన తర్వాత తొలిసారి కేసీఆర్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా నేతలను పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయబోతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ ఈ సమావేశంలోనే బీ-ఫారాలు అందచేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు గులాబీ బాస్. తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్రలు చేయాలని నిర్ణయించిన కేసీఆర్ బస్సు యాత్ర రూట్ మ్యాప్ పై పార్టీ నేతలతో చర్చించనున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ ప్రచార సరళిని రూపొందించనున్నారు. ఇప్పటికే పలు చోట్ల బహిరంగ సభలు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా మరిన్ని బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, కేంద్రం వైఫల్యాలను ఎండగట్టేలా ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేస్తోంది బీఆర్ఎస్.

## ఎన్నికల కోడ్ వల్ల రైతు బంధు, రుణమాఫీ ఇవ్వలేకపోయాం

చెప్పారు. కేసీఆర్, జగన్ కుట్రల వల్ల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆ రోపించారు. ఎమ్మెల్యేలను కొనాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారన్న మంత్రి కోమటిరెడ్డి ఈ లోక్సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క ఎంపీ సీటు కూడా రాదని సవాల్ చేస్తున్నానని అన్నారు. దమ్ముంటే కాంగ్రెస్‌ను, మమ్మల్ని టచ్ చేసి చూడండని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ను పునాదులతో సహా లేపేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మూడు నెలల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే బీఆర్ఎస్ లో మిగులుతారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే. 12 నుంచి 13 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుంది. బీఆర్ఎస్ కు ఒక్క ఎంపీ సీటు వచ్చినా నేను దేనికైనా సిద్ధం. కేసీఆర్ కుటుంబ దగా వల్ల కవిత బలైంది. కేసీఆర్, కేటీఆర్ త్వరలో జైలుకి పోవడం ఖాయం. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూమ్ కట్టించి స్వాగతం పలుకుతాం. రేపటి నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అంటే ఏంటో చూపిస్తా అంటూ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం







మొదటి పేజీ తరువాయి

కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు.

**రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షిస్తూ**

తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్ కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రీరామనామస్మరణతో మిథులా స్టేడియం మారుమ్రోగింది. భక్తులంతా శ్రీరాముడి కళ్యాణాన్ని వీక్షిస్తూ పరవశించి పోయారు. సీతారామచంద్రుల కళ్యాణం కోసం మిథిలా కళ్యాణ మండపంలో 24 సెక్టార్స్ ఏర్పాటు చేశారు. 31 వేల మంది భక్తులు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే 1800 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. కాగా కళ్యాణోత్సవం సందర్భంగా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళలాడుతోంది. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరుగనుంది.

# ఆధిలోనే ఆగిపోయిన "ఎక్సైజ్" భవన నిర్మాణం

మొదటి పేజీ తరువాయి




ఈ కార్యాలయ భవన నిర్మాణం నత్త నడకన సాగుతూ 2022లో ప్రభుత్వం నుండి రావలిసిన నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులను విరమించుకొని అప్పటి వరకు ఐన పనికిగాను.. ఐన నిర్మాణ వ్యయం చెపుంపుకు మరియు కాంట్రాక్టు రద్దుకు విన్నవించుతూ నిర్మాణ పనుల నుండి తప్పుకోవడం జరిగింది. కాగా 2019 నుండి 2022 వరకు 4ఏళ్లుగా జరిగిన పని కేవలం బెస్మెట్ మరియు 12 పిల్లర్ల నిర్మాణం మాత్రమే. వస్తవానికి ఈ నాలుగేళ్ళలోనే ఎక్సైజ్ పోలీసు భవన నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. తీన్మార్ తెలుగు దినపత్రిక ప్రతినిధి స్థానిక శాఖ సంబంధిత కార్యాలయ అధికారిని మరియు పోలీస్ హౌసింగ్ బోర్డు కార్యాలయ అధికారులను సంప్రదించి వివరణ కోరగా నిధుల కొరతతో నిర్మాణం ఆగిపోయిందనే సమాచారం రావడం జరిగింది. దింతో భవన నిర్మాణం ఆధిలోనే ఆగిపోయింది. ఐతే ఈ సందర్భంలో ఒకటి లేదా రెండు ఏళ్లలో పూర్తి కావాల్సిన భవన నిర్మాణం కాకపోవడంతో లక్షల్లో అద్దె భవనానికి ఖర్చు చేయడం లేదా చేయాల్సిన పరిస్థితి ఏర్పడడం ప్రభుత్వ ఖజానాకు గండి, ప్రజా ధనం వృధా అనే చెప్పాలి. ఎక్సైజ్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి 7 ఏళ్లు గడుస్తున్నప్పటికీ.. ఈ భవన నిర్మాణ పూర్తికి ఇప్పటికీ ఇటువైపు చూసిన నాథుడే లేడు. కాంట్రాక్టు ఏర్పాటు నాటి నుండి నేటికీ ప్రతీ నెల 4745రూ లతో 6ఏళ్లకు గాను 3లక్షల 40 వేలకు పైగా అద్దె వ్యయంగా ఉంటుందని అంచనా. ఈ మొత్తం ప్రజా ధనం వృధాగా మరియు ప్రభుత్వ ఖజానాకు గండిగా భావించవచ్చు. భవన నిర్మాణ వ్యవయంతో పోలిస్తే ఈ వ్యయం సుమారు 10శాతం ఉంటుంది. ఇంకొన్ని ఏండ్లు గడిస్తే ఇది కాస్త పెరిగే అవకాశం లేకపోలేదు. కావున ఇప్పటికైనా సంబందిత అధికారులు మరియు విభాగాలు మేల్కొని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ద్వారా సొంత భవన నిర్మాణానికి తోడ్పడవల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్థానిక శాసన సభ్యులు ఎక్సైజ్ ప్రభుత్వ కార్యాలయ సొంత భవన నిర్మాణ పూర్తికి పాటుపడవల్సిన అవసరం ఉంది. భవన నిర్మాణానికి నిధులు కేటాయించడంతో ప్రజా ధనం వృధా కాకుండా చర్యలు తీసుకోవచ్చు.

## కేసీఆర్ కు నోటీసులు జారీ చేసిన ఎన్నికల కమిషన్

**సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వాఖ్యలకు స్పందించిన ఈసీ**

**గురువారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలలపై నోటిసులు జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చింది. గురువారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు బుధవారం ఈసీ నోటీసులు ఇచ్చింది. సిరిసిల్ల సభలో సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. గతసారి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. కేసీఆర్, కేటీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుచిత వ్యాఖ్యలతో అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వెళుతుండడంతో ఈసీ సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో సిరిసిల్లలో కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు.

## బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అవమానం

**దయాకర్ రావును లేపి పక్కకు పంపించి కూర్చోబెట్టిన పోలీసులు**

**దయాకర్ పరువు నష్టంగా భావించినట్లు అభిప్రాయం వెలుబుచ్చిన భక్తులు**



జనగామ, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఘోర అవమానం జరిగింది. ఏప్రిల్ 17వ తేదీ బుధవారం శ్రీరామనవమి సందర్భంగా పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలో ఎర్రబెల్లి పాల్గొన్నారు. గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి వందలాది మంది కార్యకర్తలతో వచ్చి కల్యాణ వేదిక ముందు కూర్చున్నారు. అదే సమయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. ఈక్రమంలో పోలీసులు దయాకర్ రావు, ఆయన అనుచరలను లేపి పక్కకు పంపించి కూర్చోబెట్టారు. దీంతో అందరి ముందు తనను తక్కువ చేసి వెనక్కి పంపడంతో పురువు పోయిన విధంగా భావించినట్లు ఆయన మొహం హావాభావాలు కనిపించాయి. ఈ సందర్భంగా అక్కడే ఉన్న భక్తులు కొందరు దయాకర్ ఎర్రబెల్లిని మాజీ మంత్రి అని చూడకుండా వెనక కూర్చోపెట్టడంతో పరువు నష్టంగా భావించినట్లు అభిప్రాయాలను వెళ్లబుచ్చారు. కాగా ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటుకు నోటు కేసు సుప్రీం కోర్టులో నేడు విచారణ

మొదటి పేజీ తరువాయి

ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం విచారణ జరపనుంది. 2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ఎర చూపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నించారు. ఈ వ్యవహారాన్ని తెలంగాణ ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. స్టీఫెన్‌సన్‌ను టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని చంద్రబాబు ప్రలోభ పెట్టారు. ఫోన్‌లో మాట్లాడిన ఆడియో ఏసీబీ బయటపెట్టింది. మనోళ్లు బ్రీఫ్డ్ వాయిస్ చంద్రబాబుదేనని ఫోరెన్సిక్ నిర్ధారించింది. అందుకే సీబీఐ ఈ కేసు దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కేసుపై ఎమ్మెల్యే ఆర్కే ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో చంద్రబాబును ముద్దాయిగా చేర్చాలని పిటిషన్ వేశానని తెలిపారు. దర్యాప్తును సైతం సీబీఐకి అప్పగించాలని పిటిషన్‌లో పేర్కొన్నానని ఆయన తెలిపారు. 2015లో ఓటుకు నోటు కేసు జరిగింది. 2017లో సుప్రీం కోర్టులో కేసు వేశాను. గత ఐదు నెలల్లో చిన్న చిన్న కారణాలతో కేసు వాయిదా కోరారు. గురువారం కేసు విచారణ జరగబోతుంది అని తెలిపారు. అన్ని సాక్ష్యాలు ఉన్నా కేసు విచారణ ఆలస్యం కావడం తప్పుడు సంకేతాలు పంపుతుంది. ఏడేళ్లయినా విచారణ జరగకపోతే ఇక సామాన్యులకు న్యాయం అందుతుందా ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికారు. తెలంగాణ ఏసీబీ ఈ కేసును సరిగా విచారణ చేయడం లేదు. అందుకే సీబీఐ ఈ కేసు దర్యాప్తు చేయాలి. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలి. ఇవి కాక మరో మూడు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మత్తయ్య, సెబాస్టియన్ కూడా దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అలాగే మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ కూడా ఈ కేసును మధ్యప్రదేశ్ కు బదిలీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ కేసులో సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చింది. ఇన్ని కేసులున్నా, చంద్రబాబు సిగ్గు లజ్జా లేకుండా బుకాయిస్తున్నారు అని ఎమ్మెల్యే ఆర్కే మండిపడ్డారు. ఏడేళ్లయినా చిన్న కారణాలతో సాగదీస్తున్నారు. రెడ్ హ్యాండెడ్‌గా ఆడియో, వీడియోలో దొరికినా దొరలా తిరుగుతున్నారు. నోట్ల కట్టలతో దొరికిన వ్యక్తి తెలంగాణ సీఎం అయ్యారు. నోట్లు పంపిన వ్యక్తి సీఎం కావాలని తిరుగుతున్నారు. అన్ని సాక్ష్యాలు ఉన్నా కేసు ఆలస్యం అయితోంది. ముద్దాయి ఎవరో అందరికీ తెలిసినా దర్జాగా తిరుగుతున్నారు. ఇకనైనా న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగేలా సంకేతాలు ఉండాలి. ఓటుకి నోటు కు సంబంధించి ఐదు కేసులు సుప్రీంకోర్టులో ఉన్నాయి. ఐదు కోట్లకి బేరం కుదుర్చుకుని, యాభై లక్షలు రేవంత్ ఇస్తూ పట్టుబడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఇన్నాళ్లు ఈ కేసులో ఆలస్యం చేసింది. ఇప్పుడు మాత్రం కేసు బదిలీ అడుగుతున్నారు. రాజకీయ స్వార్థంతో కేసు గురించి పట్టించుకోలేదు అని ఆర్కే పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో ఫుల్ డిమాండ్ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. ఇప్పటికే ప్రచారానికి రావాలని ఏడు రాష్ట్రాల నుండి రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల పీసీసీల నుంచి ఆహ్వానాలు వచ్చాయి. తాజాగా తమిళనాడు, బీహార్, గుజరాత్ రాష్ట్రాల నుండి కూడా పిలుపు వచ్చింది. బుధవారం, గురువారం కేరళ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ పార్లమెంటులోనూ రేవంత్ ప్రచారం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తున్న అలప్పుజ పార్లమెంట్ సెగ్మెంట్ లోనూ రేవంత్ రెడ్డి క్యాంపెయిన్ చేయనున్నారు. ఈ నెల 19 నుండి మే 11 వరకు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటన చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 50 సభలు, 15 రోడ్ షో లకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. మెదక్, వరంగల్, భువనగిరి, మహబూబ్ నగర్, మహబూబాబాద్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు సందర్భంగా నిర్వహించే ర్యాలీలో సీఎం రేవంత్ పాల్గొననున్నారు. ఒక్కో లోక్ సభ నియోజకవర్గంలో కనీసం మూడు చోట్ల సీఎం సభలు నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యంగా నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్ పై కీలకమైన బాధ్యతలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. సీఎం రేవంత్ వాగ్ధాటిగా మాట్లాడతారు. తూటాల్లాంటి మాటలతో రాజకీయ ప్రత్యర్థులపై విరుచుకుపడతారు. పదునైన విమర్శలతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేయడంలో రేవంత్ రెడ్డి దిట్ట. దాంతో రేవంత్ కు నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా కీలకమైన బాధ్యతలు అప్పగించింది కాంగ్రెస్.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# అంబేడ్కర్ 'జపం' ఆంతర్యం ఏమిటి?

దేశంలో ఎక్కడ చూసినా అంబేడ్కర్ పేరు నేడు వినిపిస్తున్నది. అయితే వినిపించే వారెవరనుకున్నారు? భారతీయ జనతా పార్టీ అంబేడ్కర్‌ను భుజాన వేసుకొని మోస్తున్నది. అంబేడ్కర్‌ను తెగ పొగిడేస్తున్నారు. అన్ని పార్టీలు, అందరు రాజకీయవాదులు అంబేడ్కర్‌ను గౌరవిస్తుండగా ఇక కావాల్సిందేమున్నది? సామాజిక న్యాయం రాకేం చేస్తుంది? అనేవి నేటి ప్రశ్నలు. అయితే ఒకసారి జాగ్రత్తగా చరిత్రను పరిశీలిస్తే హిందూ మతం హింసతో జంతుబలులు చేస్తూ యజ్ఞయాగాదులు జరుపుతూ ఉన్న రోజులలోనే బౌద్ధం పుట్టింది. అహింసావాదాన్ని ప్రచారం చేసింది. సంఘంలో ఉన్న హెచ్చుతగ్గులు పోవాలని, స్త్రీపురుషులు సమానం అనీ, మానవులంతా ఒకటేనని అన్నది. అందుకే ప్రజలు బౌద్ధాన్ని ఆరాధించారు. ఆదరించారు. అనుసరించారు. ఇక అప్పుడేం జరిగింది? హిందూ మతం పునరుద్ధరణ పేరిట, రాజుల సహాయంతో శంకరాచార్యులు మొదలైనవారు బౌద్ధాన్ని చంపేశారు. బౌద్ధ భిక్షువులను నాశనం చేశారు. బౌద్ధ ఆరామాలను కొన్ని చోట్ల దేవాలయాలుగా మార్చారు. 20వ శతాబ్దంలో అంటరానితనాన్ని పాటించే హిందూ సమాజం ప్రపంచం దృష్టిలో తలవంపులకు గురైంది. అలాంటి స్థితిలో అంబేడ్కర్ వచ్చి కూలంకషం గా హిందూ సమాజంలోని దోషాల్ని పరిశీలించారు. వాటి పై పోరాడారు. అంటరాని కులాలు, శూద్రులు సమాజంలో గణనీయంగా వున్నారు. వారి ఓట్లు లేనిదే ఏ పార్టీ గెలవదు గనుక కొత్త ఎత్తుగడలతో, తాత్కాలికంగా ఓటర్లను మభ్యపెట్టే వ్యూహాలు అనుసరిస్తున్నాయి. అందులో భాగంగా నేడు అంబేడ్కర్‌ను తెగపొగిడేస్తున్నారు. అది విని అటు షెడ్యూల్డ్ కులాలు, ఇటు శూద్రకులాలు సంతోషపడి ఓట్లు వేయాలనేది బిజెపి ఉద్దేశం. అంబేడ్కర్ సిద్ధాంతీకరించిన వాటిని ఆమోదించి ఆచరిస్తామంటే అభ్యంతరం ఏమిటి అనే ప్రశ్న రావచ్చు. కానీ పొగుడుతూ, గోతులు తవ్వి అంబేడ్కర్‌ను పూర్తిగా చంపేయాలనే ఎత్తుగడ అయితే, జాగ్రత్తపడాలి. ఆ విషయం శ్రద్ధగా, లోతుగా పరిశీలించాలి. అంబేడ్కర్ పేరిట కొందరు బయలుదేరి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ కమిటీలు వేయమనీ, విగ్రహాలు ప్రతిష్ఠించమనీ, ఉత్సవాలు జరపమనీ కోరుతున్నారు. ఇలాంటి అంబేడ్కర్‌వాదులను సంతృప్తిపరచడానికి ప్రభుత్వాలు ఎప్పుడూ సిద్ధమే. అది కూడా అంబేడ్కర్ వాదాన్ని ఉరితీయడానికి పన్నుగడే. ఈ విషయం గ్రహించడానికి అంబేడ్కర్‌వాదులకుకొంతకాలం పట్టొచ్చు. ఈలోగా ప్రమాదం జరిగిపోతుంది. అంబేడ్కర్‌కు ప్రస్తుతం దేశంలో కొత్త అభిమానులు ఏర్పడ్డారు. బిజెపి తమ ఎత్తుగడలో అంబేడ్కర్ ని కూడా చేర్చడం గమనార్హం. కానీ ఈ ఎత్తుగడ విఫలంగాక తప్పదు. అంబేడ్కర్‌లో బిజెపి ఆమోదించే అంశమేదీ కనిపించడం లేదు. కేవలం ఓట్ల కోసమే బిజెపి అంబేడ్కర్‌ను శ్లాఘిస్తున్నా, అది మరీ కృత్రిమంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తూనేవుంది. ఇటీవలే బిజెపి వారు అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించారు. రామరాజ్యం నిర్మిద్దాం అంటూ, అయోధ్య మందిర నిర్మాణానికై దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు రాళ్ళు మోసుకొని వెళ్ళారు కూడా. కానీ అంబేడ్కర్‌ను పొగుడుతూ, ఆయన ఆశయాలను పాటిస్తామంటున్న బిజెపివారికి అసలు విషయం తెలియదనుకోలేం గదా! అందులో బాగా చదువుకున్న నాయకులు, అనుచరులు ఉన్నారు. వారిలో అందరూ కాకున్నా, కొందరైనా అంబేడ్కర్ రచనలు చదివి వుంటారు. హిందూ మతాన్ని గురించి, రాముడిని, రామాయణాన్ని గురించి అంబేడ్కర్ రాసింది వారి దృష్టికి వచ్చే వుంటుంది. అంబేడ్కర్ రచనలలో అముద్రితంగా వున్న రచనలు కొన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రచురించగా, అందులో రాముడి గురించిన విషయమై పెద్ద ఆందోళనే జరిగింది. బిజెపి, శివసేన, హిందూ ఛాందసులు ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. కనుక అంబేడ్కర్‌లో బిజెపి వారు అంగీకరిస్తున్నదేమిటో, నిరాకరిస్తున్నదేమిటో జనానికి తెలియాలి. ఫలానా విషయం తృణీకరిస్తున్నామంటే, ఎందుకో కారణాలు కూడా బిజెపి చెప్పాలి. ఇదేమీ చేయకుండానే బిజెపి హఠాత్తుగా అంబేడ్కర్ వర్ధంతులు, జయంతులు జరుపుతూ ఊరేగింపులు చేస్తుంటే ప్రయోజనం ఉండదు. అంబేడ్కర్ కేవలం ద్వేషంతో, పగతో హిందువులలో అగ్రవర్ణాల వారిని, ముఖ్యంగా బ్రాహ్మణ ఛాందసులను తిట్టలేదు. సుదీర్ఘంగా పరిశోధించి, ప్రమాణాలతో విషయ పరిశీలన చేసి చూపారు. మనువు తన ధర్మశాస్త్రంలో పేర్కొన్న అమానుష, క్రూర, ఘోర నియమాలు, నిషిద్ధాలు, అక్రమశిక్షలు, నిచ్చెనమెట్ల సమాజాన్ని బిగించిన తీరు చూపారు. అంటరానితనాన్ని శాస్త్రోక్తంగా సమర్థిస్తున్న ధర్మాలను అంబేడ్కర్ చూపారు. ఇవేవీ తెలియనట్లు బిజెపి నటిస్తోందా? లేక అవన్నీ మరచిపోదాం అంటోందా? అంబేడ్కర్ ఆశయాలు అమలు జరగాలంటే, కొన్ని శాస్త్రాల్ని, గీతను, వేదాలను, రామాయణ, మహాభారతంలోని అంశాలను, ధర్మశాస్త్రాల్ని పక్కన బెట్టాలి. అంతేగానీ కేవలం అంబేడ్కర్‌ను పొగిడితే అది ఓట్ల వ్యూహంగానే భావించాలి. హిందూమతం ప్రజాస్వామిక విలువలకు చోటు పెట్టడం లేదని అంబేడ్కర్ ఫిలాసఫి ఆఫ్ హిందూయిజంలో స్పష్టం చేశారు. సాంఘిక న్యాయానికి తోడ్పడని హిందూమతాన్ని అమానుషమైనదిగా సహజంగానే అంబేడ్కర్ నిర్ధారించాడు. బిజెపివారు అంబేడ్కర్ తత్వాన్ని, వాదనల్ని ఏ మేరకు అంగీకరిస్తున్నారో, ఎక్కడ ఎందుకు నిరాకరిస్తున్నారో తెలపాలి. అంటరానితనం పోవాలి అని చిలుకపలుకులు ఉచ్ఛరిస్తే సరిపోదు. అంబేడ్కర్‌ను వాడుకుని ఓట్లు తెచ్చుకుందామనే బిజెపి ఆలోచనల్ని దేశ ప్రజలు పసిగట్టి తిప్పికొట్టకపోతే నష్టపోయేది ప్రజలే.

# ప్రారంభమైన రెండు బండ్ల ఎద్దుల గిరక పోటీలు





ఆత్మకూర్, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మూలమల్ల గ్రామంలో బుధవారం రోజు శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఇన్విటేషన్ రెండు బండ్ల ఎద్దుల గిరక పోటీలను మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలో మొదటి బహుమతి దాత రూ.20,016/- రూపాయలు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రెండో బహుమతి రూ.15,016/- కే. నాగరాజు గౌడ్ కల్లుగీత రాష్ట్ర అధ్యక్షులు, రూ.10,016/-, కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి నారాయణపేట జిల్లా అధ్యక్షులు, నాలుగో బహుమతి రూ.8,016/- రూపాయలు పరమేష్ రహమతుల్లా తులసిరాజ్ శ్రీనివాసులు అందజేయనున్నారు. ఈ పోటీలో 20 జతల ఎద్లు పాల్గొన్నాయి. ఈ గిరిక పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఏ.సుధాకర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు సైక సహదేవ్, ఎంపిటిసి లక్ష్మన్న, గజేంద్ర రెడ్డి, యు నరేష్, సైక ఆనంద్, మంగలి కుమార్, తెలుగు ఆనంద్, ఈ ఆనంద్ గౌడ్, సత్యన్నా, యుగంధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాజా పాషా, యూత్ లీడర్స్ పి.ఆనంద్ కుమార్, చిన్నపాగ శేఖర్, రాహుల్, కావలి శేఖర్, వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - సిపిఐ నాయుడు డిమాండ్



పాలకవీడు, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, వ్యాప్తంగా ముఖ్యంగా పాలకవీడు మఠంపల్లి ఉమ్మడి మేళ్లచెరువు మండలాల్లో నెలకొని ఉన్న పోడు భూముల రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎవరు అధికారంలోకి వచ్చినా, రైతులకు పట్టాలిస్తామని చెప్పుతూనే వస్తున్నారని కానీ నూటికి నూరు శాతం మంది పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వలేదని, పోడు కొట్టుకుని జీవిస్తున్న రైతాంగం పట్టాలు లేకపోవడంతో వారు దశాబ్ద కాలంగా రైతుబంధు రైతు బీమా పథకాలకు దూరం కావలసి వచ్చిందని గత ముఖ్యమంత్రి ఎన్నికలు వచ్చిన ప్రతిసారి పోడు భూములకు పట్టాలిస్తామని నిత్యం అబద్దాలతో కాలక్షేపం చేశారని కనీసం ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వమైనా పోడు భూముల రైతులకు అండగా నిలవాలని ఆయన కోరారు. పాలకవీడు మండలంలో గిరిజనులు అధిక సంఖ్యలో నివసిస్తారని వారి పిల్లలను బడి బయట ఉండకుండా బడి లో చేర్పించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పాలకీడు మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రలకు సొంత భవనాలు నిర్మించాలని అలాగే ఆరోగ్య ఉప కేంద్రాలు నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించి తరచూ అధికారులు ఆకస్మిక తలిఖీలు చేస్తూ సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడ్డ పాలక వీడు మండలాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పరచాలని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని ముఖ్యంగా తెలంగాణలో అత్యంత ప్రసిద్ధిగాంచిన జాన్ పహాడ్ దర్గా అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పరచాలని ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.

# శ్రీరాముల వారి కళ్యాణం మహోత్సవం

## - పాల్గొన్న అల్వాల కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): పెద్దమండలం అల్వాల గ్రామంలో శ్రీరాముడి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయని గ్రామ కాంగ్రెస్ నాయకుడు జి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఒక తండ్రికి కొడుకు మీద ఉన్న ప్రేమ, ఒక కొడుక్కి తండ్రి మీద ఉన్న గౌరవం,
ఒక భర్తకు భార్య మీద ఉన్న బాధ్యత, ఒక భార్యకు భర్త మీద ఉన్న నమ్మకం. ఒక అన్నకి తమ్ముడి మీద ఉన్న విశ్వాసం ఒక తమ్ముడికి అన్న మీద ఉనన మమకారం. ఒక మనిషిలోని బలం, మరో మనిషిలోని స్వార్థం, ఇంకో మనిషిలో కామం, ఒకరి ఎదురుచూపులు, మరొకరి వెతుకులాటలు, అండగా నిలిచిన మనుషులు అన్నీ కలపి





మనిషిని మనిషిగా బతకడానికి అవసరమైన ఒక నిఘంటువు అదే రామాయణం అని ఆయన తెలిపారు. గ్రామంలో బుధవారం తెల్లవారుజామునుండే భక్తులు తరలివచ్చారని, సీతారాములవారికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని భక్తులంతా పుట్టమన్ను కార్యక్రమంలో పాల్గొన్నారని ఉదయం 11 గంటల సమయంలో శ్రీ సీతారాముల వివాహత్సవం(కల్యాణోత్సవం)జరిగిందని, అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో గ్రామస్తులంధారు పాల్గొని విజయవంతం చేశారని ఆయన తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి కులమత బేధాలు లేకుండా ఎలాంటి రాజకీయ కలహాలు లేకుండా అందరూ కలిసి విజయవంతం చేసినందుకు గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటల సిరి సంపదలతో ఎల్లకాలం ఉండాలని, ఆయన కోరుతున్నారు.

# మెరిసిన ఆత్మకూర్ ఆణిముత్యం

## - సివిల్స్‌లో 278 ర్యాంకు సాధించిన ఎహేదా ముఫస్సిర్



ఆత్మకూర్, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): యూపీఎస్సీ ఫలితాల్లో వనపర్తి జిల్లా, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎహేదా ముఫస్సిర్ ప్రతిభచాటారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఆలిం డియా 278 ర్యాంకు సాధించి ఐఏఎస్కు ఎంపికైంది. ఆత్మకూర్కు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సయ్యద్బాసిం కుమారుడు ఇబ్రహీం ఖలీలకు ఇద్దరు కుమా ర్తెలు రుఫియా, ఎహేదా ముఫస్సిర్, కుమారుడు సయ్యద్ తఫస్సుల్ ఉన్నారు. రెండో కుమార్తె ఎహేదా ముఫస్సిర్ పదో తరగతి వరకు మహబూబ్నగర్ లోని ఆకృతి పాఠశాలలో చదివి 2014లో 10/10 గ్రేడ్ను సాధించిన ఆమె ఇంటర్ బైపీసీ సిరి కళాశాలలో పూర్తి చేసి 987 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. అనంతరం ఢిల్లీలోని లేడి శ్రీరాం కళాశా లలో పొలిటికల్ సైన్స్ డిగ్రీ విద్యను 2020లో పూర్తి చేసింది.తర్వాత సోదరి రుఫియాతో కలిసి ఎహేదా ముఫస్సిర్ ఇం ట్లోనే సివిల్స్కు ప్రిపేర్ అయ్యి 2023లో నిర్వహించిన యూపీఎస్సీ పరీక్షలకు హాజరైంది. ఈ క్రమంలో మంగళవారం విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో 278 ర్యాంకు సాధించగా ఆమె సోదరి రుఫియా ఫలితాల్లో స్వల్ప తేడాతో వెనకబడిపోయిం ది.ఎహేదా అత్యుతమ ర్యాంకు సాధించ డంతో ఆత్మకూర్ లో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# గురుకుల విద్యార్థి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి

## - బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరో తరగతి చదువుకునే విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల గురుకుల పాఠశాలలో తరచూ ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం లేదని, ప్రభుత్వాధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని అన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం





## - పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): దేవరకొండ నియోజకవర్గంలో పలు పట్టణ గ్రామాల్లో నిర్వహించిన శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల ఆశీర్వాదం తీసుకోని, ప్రత్యేక పూజలు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నిర్వహించారు. అనంతరం పలు బస్తీ ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి వారి దివ్వెనలు దేవరకొండ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్లంపల్లి నర్సింహా, డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, జాల నరసింహ రెడ్డి, సిరాజ్ ఖాన్, ముక్కమల్ల వెంకటయ్య, జాన్ యాదవ్, సిరాందాసు కృష్ణయ్య, దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, కిన్నెర హరికృష్ణ, పొన్నెబోయిన సైదులు, చిత్రం ప్రదీప్, గాజుల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తజాలలో శ్రీరామనవమి వేడుకలు





రాజాపేట, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, కొత్తజాల గ్రామంలో శ్రీరామనవమి పునస్కరించుకొని ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్ దంపతులు, ధనరాజ్ సింగ్, ఉపేందర్ సింగ్, రమేష్ సింగ్, గొల్లపల్లి మల్లారెడ్డి, కోటగిరి లక్ష్మీపతి, చెప్పాల మైపాల్, మహంకాళి, వెంకట్ రెడ్డి, కాకాల్ల ఇస్తారి, కృష్ణారెడ్డి, మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీరాయపల్లిలో సీతారామ కళ్యాణ మహోత్సవం



## - పాల్గొన్న రాజప్రకాశ్ రెడ్డి దంపతులు

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని వీరాయపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారము ఆలయం దగ్గర అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణోత్సవం నిర్వహించారు. సీతారామ కళ్యాణ మహోత్సవంలో రాజప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. గ్రామంలోని భక్తులు మహిళలు యువకులు గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ కళ్యాణోత్సవాన్ని తిలకించారు. తీర్థ ప్రసాదలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని సీతారామ కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

# ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**– కొడారి వెంకటేష్ మరియు పల్లగొర్ల రాందేవ్ ల డిమాండ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): భువనగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి చినలచ్చి ప్రశాంత్ కుటుంబానికి ఇరవై లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని బాలల హక్కుల సంఘం జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ లు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సీఎచ్ ప్రశాంత్(12) చిత్రపటానికి పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటనకు బాధ్యులైన భువనగిరి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి కారణమైన ప్రిన్సిపాల్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఎస్సీ/ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కంచనపల్లి నర్సింగ్ రావు బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని మహేందర్, బిఆర్ఎస్ పట్టణ సహాయ కార్యదర్శి గుండెబోయిన సురేష్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండే బోయినశంకర్,నాయకులు పోలేపాకసురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య కు ఓటమి తప్పదు

**– వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి గనిపాక ప్రదీప్ మాదిగ**



వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): కడియం కావ్య కి ఓటమి తప్పదని ఖిలా వరంగల్ లో జరిగిన ఏంహెచ్ఛ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్వతంత్ర ఎంపీ అభ్యర్థి గనిపాక ప్రదీప్ మాదిగ మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలు గా మాదిగ లకు రావాల్సిన అన్ని పదవులు లాక్కొని అనుభవించి మాదిగలు రాజకీయంగా ఎదగ కుండా అనిచి వేసిన మాదిగల రాజకీయ శత్రువు కడియం శ్రీహరి అక్కడి తో ఆగకుండా అధికార దాహంతో తో అన్ని పదవులు ఇచ్చిన బిఆర్ యస్ పార్టీ నీ మోసం చేసి మళ్ళీ మాదిగలకు రావాల్సిన వరంగల్ కాంగ్రెస్ ఎంపి టికెట్ తన కూతురు కావ్యకు ఇప్పించ్చి మళ్ళీ మాదిగ జాతినీ రాజకీయంగా సమాధి చేసే కుట్ర చేస్తున్నాడు కాబట్టి కబర్దార్ కడియం శ్రీహరి మీరు ఎన్నికల బరి లో నుండి తప్పు కోకుంటే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండి మీ కూతురు కావ్య ను వరంగల్ మాదిగ లము అంత కలిసి చిత్తు గా ఓడిస్తము నిన్ను రాజకీయంగా బొంద పెడతా మని ప్రదీప్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మైదం అశోకుడు, గొర్రె నరేష్, గొర్రె శ్రీను, వేల్పుల శివ, బి.నరేష్ కె నరేష్, ఏనుగుల చందర్, పసునూరి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు

**– ఎమ్మెల్యే మెగారెడ్డి**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): పట్టుదలతో చేస్తే దేన్నైనా సాధించవచ్చునని బండలాగుడు పోటీల ద్వారా నిరూపించవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం వనపర్తి మండలం చివనుగుంటపల్లి గ్రామంలో నిర్వహించిన బండలాగులు పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగుడు పోటీలు పట్టుదలకు నిదర్శనమని గ్రామాలలో ఇలాంటి బండలాగుడు పోటీలు తగ్గిపోతున్నాయని ఇలాంటి పోటీలకు ఎంతో ఆదరణ ఉందని ఆసక్తిగల వ్యక్తులు ఇలాంటి పోటీలను గ్రామాల్లో నిర్వహిస్తే ఒక పండగ వాతావరణం నెలకొని ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లిన ఆయన ముందుగా గ్రామంలోని ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు, మండలాలు పోటీ కార్యక్రమా నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కు వేలాదిగా తరలిరండి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు**



రాజపేట, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి.జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి ఈ నెల 19న భువనగిరికి గ్రామ గ్రామాను వేలాదిమందిగా తరాలి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు పిలుపునిచ్చారు. బుధవారం నాడు రాజాపేటలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కై ఉద్యమాలు చేసే నాయకుడు ఎండి జహంగీర్ అని అన్నారు. దేశంలో ఎర్రజెండా అవసరం ఎంతైనా ఉందని ప్రశ్నించే పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు. సిపిఎం కు ఓటేస్తే గతంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టులు దేనని అన్నారు. నేడు పెట్టుబడుదల దారుల చేతుల్లోకి అధికారం వెళ్తే దేశాన్ని దోపిడీ చేయడానికి చూస్తారని పేద ప్రజల నాయకుడికి ఓటు వేస్తే పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, నాయకులు కటికల రామచంద్రం, పబ్బోజు రాధమ్మ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణం...కమనీయం

**– కన్నుల పండువగా రాములోరి వివాహ వేడుక**
**– రామనామస్మరణతో మార్మోగిన గ్రామాలు**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): కల్యాణం కమనీయం అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం సీతారాముల కల్యాణం. వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, తీర్మాలయాపల్లి గ్రామం మరియు వివిధ గ్రామాలలో దేవస్థానం పరిసరాలు రామనామ స్మరణతో మార్మోగాయి. భక్తులతో ఆవరణంతా కళకళలాడింది. 'శ్రీరామ.. జయరామ.. జయ జయ రామ' అని భక్తుల రామ నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. వరుడిగా రాముడు, వధువుగా సీతమ్మను చూసి భక్తులు పులకించారు. మేళతాళాలు, వేదమంత్రాలు, భక్తుల శ్రీరామనామ స్మరణల నడుమ కన్నుల పండువగా రాములోరి వివాహోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దమందడి మండల తాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**– అత్యవసర సమస్యల పరిష్కారానికి 40.80 లక్షల నిధులు మంజూరు**
**– ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన పెద్దమందడి ఎంపీపీ, మండల ప్రజలు**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సానుకూలంగా స్పందించారు. మంగళవారం పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల ప్రత్యేక సమావేశంలో తాగునీటి సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీక్ష సమావేశ నిర్వహించి ప్రణాళికలు తయారు చేశారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న,

పలు గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొందని వాటి పరిష్కారం కోసం అదనంగా నిధులు అవసరం ఉందని బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి 40.80 లక్షలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరఫున ఎంపీపీ రఘు ప్రసాద్ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వనపర్తి నల్లచెరువులో వ్యక్తి గల్లంతు

**– సంఘటన స్థలంలో ఎమ్మెల్యే పరిశీలన**
**– గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారుల ఆదేశించిన ఎమ్మెల్యే**





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): మంగళవారం మధ్యాహ్నం వనపర్తి పట్టణం నల్లచెరువులో స్నానం చేసేందుకు వెళ్లి వనపర్తి రాయిగడ్డకు చెందిన ఉందే కోటి కృష్ణయ్య గల్లంతయ్యారు.అతడి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సంఘటన స్థలం నల్లచెరువుకు చేరుకొని గాలింపు చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలింపు చర్యలను ముమ్మరం చేసి గల్లంతయిన వ్యక్తి ఆచూకీ తెలుసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు వేసవికాలంలోనే ఎక్కువగా జరుగుతుంటాయని తల్లిదండ్రులు వారి పిల్లలను ఒంటరిగా ఈతకు గానీ,చేపల వేటకు గాని, పంపకూడదని ఆయన సూచించారు.

# అల్వాల గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**– పాల్గొన్న టీజేఎస్ మండల యువజన అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామంలో ఉన్న భక్తులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అందరూ శ్రీరామనవామి ఉత్సవాలు పాల్గొన్నారు. రాములవారి కళ్యాణాన్ని దగ్గర ఉండి వీక్షించిన టీజేఎస్ మండల యువజన అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్ రెడ్డి కళ్యాణ అనంతరం గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమము జరిగాయి. గ్రామంలో అందరూ క్షేమంగా ఉండాలని రాములవారి కళ్యాణం జరిపించారు. అనంతరం సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయని గ్రామ ప్రజలు అందరూ పాల్గొని చేసినా కార్యక్రమం కాబట్టి చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. రాముల వారి ఆశీస్సులతో గ్రామంలో ఉన్న రైతులకు పంటలు మంచిగా పండాలని అందరూ క్షేమంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శ్రీశైలం యాదవ్, కృష్ణయ్య యాదవ్, బాలరెడ్డి, రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో వ్యక్తి గల్లంతు

**– సందర్శించిన చిన్నారెడ్డి**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని నల్ల చెరువులో ఈతకు వెళ్లి మంగళవారం 1వ వార్డు రాయగడ్డకు చెందిన ఉందేకోటి కృష్ణ గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి బుధవారం నల్లచెరువును సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అధికారులు చేపట్టిన గాలింపు చర్యలను ఆయన పరిశీలించారు. గాలింపు చర్యలను ముమ్మరం చేసి గల్లంతైన వ్యక్తి ఆచూకీ తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# తాజ్పూర్ గ్రామంలో ఘనంగా సీత రాముల వారి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): శ్రీరామనవమి సందర్భంగా సీత రాములవారి కళ్యాణము భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామ ఉప సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ మరియు వరిగంటి ఉర్మిళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీతారాములవారికి తలంబ్రాలు తో సీతారాముల వారి దివ్య కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గ్రామస్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, మాజీ సర్పంచ్ వరిగంటి నాగయ్య, వార్డు సభ్యులు గంజి సందీప్, రాంపల్లి అరుణ్ కుమార్, వరిగంటి బాలయ్య, ఓరిగంటి వెంకటేష్, బీట్కూరి రాములు, బీట్కూరి లక్ష్మణ్, బీట్కూరి రమేష్, ర్యాకల నరసింహ, దేవునూరి భాస్కర్, రాంపల్లి అనిల్, బిట్కూరి బిక్షపతి, వరిగంటి హరికృష్ణ, ఓరిగంటి ప్రవీణ్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**– సీతారాముల వారిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ**



టేక్మాల్, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండలం, వెల్పుగొండ రామచలం గుట్టపై బుధవారం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై స్వామి వారికీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతారాముల వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించి రుస్తుంపేట వెంకటస్వామీ ఆశీర్వాదం తీసుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, సత్యనారాయణ, మల్లారెడ్డి, అబ్రహం, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, యాదయ్య, సాగర్, కిషోర్, అనిల్, సేవాలాల్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగిరథలో వేల కోట్లు జేబుల్లోకి: ఎమ్మెల్యే

**– మతం, రాముడిని అడ్డుపెట్టుకోని బీజేపీ నాటకం..**



డిచ్ పల్లి: విద్యా, ఉపాధి కావాలని, ఈసారి కాంగ్రెస్ నినాదం రాముని మొక్కుదం బిజెపి ని తోక్కుదం అనే నినాదంతో ప్రజల్లోకి వేళు _న్నామని,ఈ సారి బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చేప్తున్నారని, ఎస్సీ ఎస్టీ లకు ఉన్న రిజర్వేషన్ పోతుందని అలా జరగకుండా ప్రజలు ఏకతాటిపైకి రావాలని, అయోధ్య లో రామ్ మందిరంలో విగ్రహాల ప్రతిష్టాపన జరగక ముందే బాల రాముని పేరు మీద గ్రామాల్లో అక్షింతలు పంపిణీ చేసి మతం, రాముని పేరుతోనే ఓట్లు దండుకోవడానికి చేస్తున్న నాటకమని, మేము కూడా రామ్ భక్తులే నని,పసుపు బోర్డు పేరుతో ఎంపీ ఆర్వింద్ జిల్లాకు చేసింది శూన్యమేనని, ఎంపీలుగా పనిచేసిన ఇద్దరు జిల్లాను ఎలాంటి అభివృద్ధి చేయలేదని, పోటీలో ఉన్న అర్వింద్, కవిత మాదిరిగానే ఆశాభంగం కలుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం డిచ్ పల్లి మండలం లోని ఖిల్లా డిచ్ పల్లి సహకార సొసైటీ పరిధిలోని యానాం పల్లి గ్రామంలో శ ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం శ్రీ కాంత్ ఏర్పాటు చేసిన ఎస్ వి అల్కలిన్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని రైతన్నలు ఏలాంటి ఆందోళన, దిగులు చేందోద్దని, ఎళ్ళవేళల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంట రైస్ మిల్లులకు చేర్చాలని, రైతులకు 48 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జామ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో దళారులదే రాజ్యం నడిచిందన్నారు. కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కాం లో పట్టుబడి జైల్లో ఉన్నారని,తండ్రి కెసిఆర్ దరణి భూములు అమ్ముకున్నారని, కోడుకు కెటిఆర్ పరీక్ష పేపర్లు అమ్ముకున్న రాని ఆరోపించారు. గత ఐదేళ్ల క్రితం ఎంపి అభ్యర్ధి ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు తెస్తానని చేప్పి, రైతులకు మోసం చేసి పసుపు బోర్డ్ పేపర్ మీద మాత్రమే ఉందని,ఏ గ్రామంలోనైన ఒక్క రూపాయి ఇవ్వకుండా,ప్రజల కష్టసుఖాల్లో కూడా పలు పంచుకోలేదని అలాంటి వ్యక్తికి మరోసారి ఓటు వేసి వృదా చేయోద్దని సూచించారు. కాంగ్రెస్ వాస్తే కరెంట్ ఉండదని తండ్రి కోడుకులు అవాకులు చవాకులు పేలుతున్నరని, వారు పదేళ్ల అదికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని పేర్కొన్నారు.కళేశ్వరం పేరుతో లక్షల కోట్లు తమ జేబులో వేసుకున్నారని,మేడిగడ్డ కుంగి పోయిందని, మిషన్ భగిరథ నీరు ఎం ఒక్కరూ తాగడం లేదని,అ నీరు స్నానం ,ఇతర వాటికి ఉపయోగించాలని ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ గుజరాత్ కు చెందిన బడా వ్యాపారస్తులకు అండగా ఉండి కోట్లాది రూపాలయను బ్యాంకు ల నుండి రూణలు పోంది బయటి దేశాలకు పారిపోయారని, మొత్తం 19మంది ఎగవేతదారుల్లో 18 గుజరత్ కు చెందిన వారే నన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు ప్రధాని మోదీ మోసం చేశారని గుర్తుచేశారు. 95% గుజరాత్ కు చెందిన వారే దేశాన్ని దోచుకున్నారని, మరోసారి అవకాశం ఇస్తే ఏమి మిగలకుండా మొత్తం గుజరాతీ లకు కట్టబెడతరని మోది కు నమ్మోద్దని సూచించారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పై విమర్శలు చేశారు.భారాస, భాజపా పార్టీలతో అభివృద్ధి సాధ్యపడ దన్నారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.అంతకు ముందు పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సమావేశంలో సహకార సొసైటీ చైర్మన్ రంచందర్ గౌడ్, వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారం, సిఈఓ కిషన్,ఇందల్ వాయి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, డైరెక్టర్ రాజేశ్వర్, డాక్టర్ శాదుల్లా, డాక్టర్ జాహుర్, దాసరి రాము, డైరెక్టర్లు,మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**– సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**– ఎన్నికల నిబంధనల మీద సిబ్బందికి అవగాహన కల్పించేలా చర్యల సమీక్షా సమావేశం**



మియాపూర్: లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్ర స్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి సోమవారం సైబరాబా ద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, సైబరా బాద్ జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీ ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ..లోక్‌సభ ఎన్ని కలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతిఒక్క రూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయా లన్నారు. ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు.సైబరాబాద్ పరిధిలో అవ సరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమం గా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచి తాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరి న్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ని కల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచన లను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాల న్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బం దికి ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను ఏర్పా టు చేసుకోవాలన్నారు. విజిబుల్ పోలిసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధి కారులు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్‌స్టే షన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవ గాహన ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాల ని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయి లో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుం టూ విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలన్నారు. చెక్‌పోస్టల వద్ద పటిష్ట భద్రత ఏ ర్పాటు చేయాలన్నారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యల పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్‌ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవా రిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాల న్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను విధిగా పర్యటిస్తూ ఆ ప్రాంతాలపై దృష్టిసారించాలని తెలిపారు. సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవీస్, మాదాపూర్ డీసీపీ డా.జి.వినీత్, మేడ్చల్ డీసీపీ నితికాపంత్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్, రాజేంద్రనగర్ డీసీ పీ శ్రీనివాస్, ఐపీఎస్, డీసీపీ కె. ప్రసాద్, ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డీవీ శ్రీనివాసరావు, మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, ఏసీపీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇండ్లు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోరా?

**– శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డి.గోవర్ధన్ రెడ్డి**




శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు తీసుకోకుండా, నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డి.గోవర్ధన్ రెడ్డి సంబంధిత అధికారులను ప్రశ్నించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని జనవాడ, దొంతంపల్లి, పొద్దుటూరు గ్రామ శివారులలో అక్రమ నిర్మాణాలు ఎక్కువ జరుగుతున్నాయని తనకు సమాచారం అందిందని తెలిపారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న వారికి సంబంధిత అధికారులు అనుమతుల ఇచ్చారా అని ప్రశ్నించారు. కొన్ని గ్రామాలో పేదవారు చిన్న ఇంటి నిర్మాణాలు చేపడితే వెంటనే అక్కడికి వెళ్లి వారికి అధికారులు ఇబ్బందులు పెడుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. 1000 గజాలలో ఇంటి నిర్మాణాలు అక్రమంగా చేపడుతుంటే ఎందుకు మీరు చర్యలు తీసుకోవడం లేదని సంబంధిత అధికారులను నిలదీశారు. వెంటనే అక్రమంగా అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గ్రామపంచాయతీ పారిశు ధ్య కార్మికులకు ఐదు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. వెంటనే పారిశు ధ్య కార్మికులకు జీతాలు విడుదలయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు బాగా పనిచేస్తున్నారనీ, ఇలాగే ఈ వేసవి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో నాటిన మొక్కలకు వారంలో రెండు మూడు సార్లు నీటిని పట్టాలని చెప్పారు. గతంలో సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు తమ సొంత నిధులతో చేపట్టారని వాటి బిల్లులు పంచాయతీ శాఖ అధికారులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో మిషన్ భగీరథ తాగునీరు పుష్కలంగా వస్తున్న ఆ నీటిని గ్రామాల వీధులలో సరఫరా చేయడంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ ఎంపీటీసీ ఈ. శోభసుధాకర్ రెడ్డి తెలిపారు.

కాగా పొద్దుటూరు గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా కావడం లేదని ఆ గ్రామ ఎంపీటీసీ, మండల వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి తెలిపారు. తాగునీటి విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు అప్రమతంగా ఉండాలని ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడితే పాడైన బోర్లను సరిచేయాలని, ఆయా గ్రామాల్లో బావులు ఉంటే ఆ నీటిని వాడుకోవాలని అధికారులకు సూచించారు. పామ్ ఆయిల్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని ఆ శాఖ అధికారి బాబు తెలిపారు. ఈ పంటకు ఖర్చు తక్కువగా ఉండి దిగుబడి అధికంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఎంపీఓ గీత, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, మండల ట్రాన్స్‌కో అధికారి ప్రదీప్, డాక్టర్ రేవతి రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రమోహన్ రెడ్డి, ఏపీవో నాగభూషణం, సూపరింటెండెంట్ రవీందర్, గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి

**– చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ చేవెళ్లలో పాత ఇంజనీరింగ్ కళాశాలలో**

**– రాజేంద్రనగర్ ఆర్వో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ**

**– రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్**



రాజేంద్రనగర్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచ డానికి కృషి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంటుకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఇక్కడే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యాల యంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి,ఎమ్మార్వో రాములు నిత్యం అందుబాటులో ఉంటారని అదేవిధంగా నామినేషన్ల ప్రక్రియ గురించి వివరించడానికి ఇక్కడ ప్రత్యేక ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 4న కౌంటింగ్ చేవెళ్లలోని పాత ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని అన్నారు. అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి అందరికీ అనుకూలమైన ప్రదేశంగా చేవెళ్లే ఉండడంతో అక్కడ కౌంటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చేవెళ్ల పరిధిలోని శేర్లింగంపల్లి,రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల సంఖ్య గణనీయంగా ఉందని ఆయన అన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈసారి పిఓ, ఏపీఓల కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఏదైనా ఈవీయంలో సాంకేతిక సమ స్యలు తలెత్తినప్పుడు ఐదు నిమిషాల్లో ఆ పోలింగ్ కేంద్రా నికి వెళ్లడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డే స్కూల్ కూడా ఏర్పాటు చేశామని అదేవిధంగా వృద్ధుల కోసం ప్రత్యేక వీల్ చైర్లు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రం దగ్గర 100 మీటర్ల ఆంక్షలు ఉంటాయని ఎవరు అతిక్ర మించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు. ఓటింగ్ శాతం పెంచడానికి వివి ధ కార్యక్రమాలను నిర్వహించామని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా ఉద్యో గులు, విద్యార్థులు, యువత ఈసారి కచ్చి తంగా ఓటు వేయాలన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరగ డానికి ప్రతి ఒక్కరూ సహకరించాలఅన్నారు. పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూర్, నియోజకవర్గాలలో మొత్తం 29 లక్షల 28 వేల186 మంది ఓటర్లుగా నమోదైనట్టు తెలిపారు.ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఇచ్చిన కొత్తఓటర్ల నమోదు ప్రక్రియకు సంబం ధించిన దరఖాస్తుల తో పాటు ఇతర 15 వేల దరఖాస్తులు ఉన్నాయన్నారు.

వాటినన్నిటిని అధికారులు పరిశీలిస్తున్న ట్టు తెలిపారు. ఈ సంఖ్య మరింత పెరుగనుందన్నారు. ప్రతిరోజు తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిం చనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థి తో పాటు మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతి ఇస్తామన్నారు. 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు నామి నేషన్ల స్వీకరణ కొనసాగుతుందన్నారు.

21వ తేదీన పబ్లిక్ హాలిడే నేపథ్యంలో ఆరోజు ఎలాంటి నామినేషన్లను స్వీక రించమని వెల్లడించారు. 26వ తేదీన స్కూటీని 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు విత్ డ్రాకు అవకాశమిచ్చినట్టు తెలిపారు మొత్తం ఏడు నియోజకవర్గాలలో 29 లక్షల 28వేల 186 మంది ఓటర్లలో 14,99,261 మంది పురు షులు 14 లక్షల 28 వేల 645 మంది మహిళలు 280 మంది ఇతరులు ఓటర్లుగా నమోదైనట్లు తెలిపారు .చేవెళ్ల పార్లమెంటులో మొత్తం 2824 పోలింగ్ బూత్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.పార్లమెంట్ పరిధిలో 13,448 మంది ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. అంతే స్థాయిలో పోలీసులు సైతం విధులు నిర్వహిస్తున్నా రని తెలిపారు. ఈ సమావేశంలోఅడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ నోడల్ ఆఫీసర్ సంగీత ఆర్డిఓ వెంకట్ రెడ్డి ఎమ్మార్వో రాములు పాల్గొన్నారు.

# గుడిని కూల్చారు..పనులు మరిచారు

**– 10 నెలలు గడుస్తున్నా ప్రారంభం కానీ పనులు**

**– రెండు చోట్ల గుడి నిర్మాణానికి శంకుస్థాపన**

**– అక్కడ ఇక్కడ అంటూ కాలయాపన చేస్తున్న అధికారులు**

**– ఈఓ స్పందించడం లేదంటూ ఎమ్మెల్యేను కలిసిన భజన మండలి సభ్యులు**



తాండూరు: ఆగమేఘాల మీద గుడిని కూల్చారు. పనులు ప్రారంభించడం మరిచారు. ఆలయంలో కొలువుదిరిన శివుడికి కొత్త ఆలయంలో నిర్మిస్తామని చెప్పి పాత ఆలయాన్ని కూల్చేసి పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేసిన నేటికీ పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. పట్టణ కేంద్రంలో ఆలయంలో భారీ ఎత్తున ఆదాయం ఉన్న పనులు ప్రారంభం కాకపోవడం పట్ల పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ సద్గురు పొట్టి మహారాజ్ దేవాలయానికి వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. తాండూరు పట్టణ కేంద్రంలో ఉన్న దేవాదాయ శాఖ పరిధిలోని శ్రీ సద్గురు పొట్లి మహారాజ్ ఆలయం పట్టణం నడిబొడ్డున ఉంది. ఆలయం ఆస్తులు రోజులుగా అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. తాండూరు పట్టణ కేంద్రంలోని శ్రీ సద్గురు పొట్లి మహారాజ్ టెంపుల్ ఆలయ ప్రాంగణంలో ఉన్న పాత శివాలయం కూల్చి కొత్త దాని నిర్మించేందుకు పాలకమండలి ఆగమేఘాల మీద కూల్చిన పాలకమండలి సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు పునర్నిర్మాణం చేయడంలో తాత్సారం చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ ఇంజనీర్లు కొత్త శివాలయాన్ని నిర్మించేందుకు డిజైన్ కూడా అందించారు. త్వరగా పనులు ప్రారంభించాలని దేవాదాయ శాఖ పాలకమండలికి తెలియజేసింది. దీంతో పాలక మండలి సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు కలిసి కొత్త శివాలయం నిర్మాణం కోసం భూమి పూజ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. శివాలయం విశాలంగా కట్టేందుకు పాలకమండలి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. కొందరు పాత స్థలంలోనే కట్టాలని ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తుంది. అధికారులు పాలకమండలి సభ్యులు శివాలయం నిర్మాణం కోసం ఆలయం ప్రాంగణంలో రెండు చోట్ల శంకుస్థాపన కూడా చేశారు. అసలు సమస్య అక్కడే వచ్చి పడింది. కొత్త స్థలంలో కట్టాలని కొందరు కాదు అక్కడే కట్టుకోవాలని మరికొందరు దేవాదాయ శాఖ అధికారులకు ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తుంది. ఆలయం విశాలంగా ఉంటే భక్తులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం నిర్మాణం కోసం భజన మండలి సభ్యులు పలుమార్లు ఆలయ ఈఓకు అడుగుతున్న ఆయన మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈవో ఫోన్ కూడా ఎత్తకపోవడంతో భజన మండలి సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కలిసి ఆలయం నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరిన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆలయం నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఈవో నరేందర్‌కు ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం.

# నల్ల చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 17(తీన్మార్ న్యూస్): నల్ల చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యమై ంది. వనపర్తి జిల్లాకేంద్రం లోని రాయిగడ్డ కాలనీకి చెందిన ఉందేకోటి కృష్ణ(42) మంగళవారం మధ్యాహ్నం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నల్లచెరువులో పడి నీట మునిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు గాలించారు. బుధవారం రోజు గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

# వరంగల్ లో దేవాదాయ భూములు కబ్జా

వరంగల్: ఎంతో చారిత్రాత్మక నేపథ్యం గల ఓరుగల్లు నగరంలో వందల కోట్ల విలువైన దేవుడి భూములు కబ్జాకు గురవుతున్నాయి. తాజాగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని రూ.400 కోట్ల విలువైన దేవాదాయ శాఖ భూములు కబ్జా వ్యవహారం వెలుగులోకి రావటంతో నగర పౌరులు భగ్గుమంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అండతో అక్రమార్కులు భూకబ్జాలకు పాల్పడుతున్నా, దేవాదాయ శాఖ అధికారుల చోద్యం చూస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వరంగల్, హనుమకొండ, కాజిపేటలోని ఆలయాల భూములు బహిరంగంగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలకు దిగిన కబ్జాకోరులపై ఒక్క చర్యా తీసుకోవకపోవటం వెనక పెద్ద కథే ఉందనే అనుమానాలు వ్యక్తం కావటంతో దేవాదాయ మంత్రి కొండా సురేఖ దీనిపై దృష్టి సారిస్తే తప్ప దేవుడి భూములు మిగలవని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. మొత్తంగా ఈ కబ్జా బాగోతం నేడు వరంగల్ నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. దేవాదాయ శాఖ రికార్డుల ప్రకారం.. హన్మకొండ పద్మాక్షి ఆలయానికి 72.23 ఎకరాలు, సిద్ధేశ్వర దేవాలయానికి 882, 889, 922 సర్వే నంబర్ లో 24.03 ఎకరాలు, వీర పిచ్చమాంబ కోవెలకు సర్వే నంబర్ 879లో 1.14 ఎకరాల భూములు ఉన్నాయి. ఈ మొత్తం భూముల్లో 21 ఎకరాల మీద గత బీఆర్ఎస్ హయాంలోనే అధికార పార్టీ నేతలు కన్నేశారు. ఇవిగాక, హనుమకొండలోని రంగనాయకస్వామి ఆలయానికి బ్రాహ్మణవాడ, ములుగు రోడ్, పెద్దమ్మగడ్డ ఏరియాల్లో ఉన్న 9.32 ఎకరాలు, వరంగల్ నగరంలోని వేణుగోపాలస్వామి గుడికి చెందిన 1.11 ఎకరాల భూమి కూడా కబ్జాదారుల పాలైంది. వీటి విలువ సైతం రూ.150 కోట్ల వరకు ఉంటుందని అంచనా. కొన్నేళ్లుగా పథకం ప్రకారం దశల వారీగా జరుగుతూ వచ్చిన ఈ భూముల కబ్జా వెనక బీఆర్ఎస్ నేతలుండటంతో నాటి దేవాదాయ శాఖ అధికారులు మౌనం వహించారు. నేతల ఆదేశాల మేరకు ఛోటా మోటా నేతలు, బిల్డర్లు, విద్యావేత్తల ముసుగులో మరొకొందరు ఈ భూములు తమవేనంటూ దర్జాగా కబ్జా చేశారు. ప్రస్తుతం ఇక్కడ గజం స్థలం రూ.45 నుంచి 50 వేల వరకు పలుకుతోంది. ఈ లెక్కన ఎకరం భూమి విలువ సుమారు రూ. 20 నుంచి 25 కోట్లుగా ఉంది. తాజాగా కాజిపేట్ లోని మల్లిఖార్జునస్వామి ఆలయం సర్వే నెంబర్ 206 లో 7 ఎకరాల 8 గుంటల భూమి ఉండగా, దీనిపై కూడ కబ్జాకోరుల కన్నుపడిందని చర్చ సాగుతోంది. దేవుడి భూములను కబ్జా చేసి భవనాలు కట్టారని గతంలో రాష్ట్ర వినియోగదారుల మండలి, కాకతీయ వారసత్వ సంపద పరిరక్షణ వేదిక ప్రతినిధులు లోకాయుక్త కోర్టుకు ఫిర్యాదు చేయగా, వాటిపై స్పందించిన లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ సీ.వీ రాములు డిజిటల్ సర్వే చేయాలని 2023లో అధికారులను ఆదేశించారు. కబ్జాలు నిజమని తేలితే ఆక్రమణలు కూల్చేసి శాశ్వత హద్దులు ఏర్పాటు చేయాలని ఆర్డర్ వేశారు. ఈ క్రమంలో దేవాదాయశాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతారావు, అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్‌ల టీమ్ ఎన్నో అవాంతరాల మధ్య సర్వే పూర్తి చేసి 2023 జనవరి 5న కోర్టుకు రిపోర్టు అందజేసింది. పలు ఆలయాలకు చెందిన రూ. 400 కోట్ల విలువైన 20.81 ఎకరాల భూమి కబ్జాకు గురైందని సర్వే కమిటీ నిర్ధారించింది. సర్వే కమిటీ ఇచ్చి 15 నెలలు అవుతున్నా నేటికీ అక్రమ నిర్మాణాలు తొలగించటం గానీ, సరిహద్దులు నిర్ణయించటం గానీ జరగలేదు. అయితే, ఈ కబ్జా బాగోతంలో ఉన్న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ బడా నేతల ఒత్తిడి మేరకే అధికారులు మొక్కుబడిగా అక్రమ భవన నిర్మాణదారులకు నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు. దీంతో ఈ వ్యవహారంలో ఒక్క అడుగూ ముందుకు పడటం లేదు. ఏటా బతుకమ్మ ఆడే సిద్ధేశ్వర ఆలయానికి చెందిన 2.24 ఎకరాలు కబ్జా కాగా, ఇందులోని 9 గుంటల్లో బిఆర్ఎస్ నాయకుడు వరదారెడ్డి ఎస్.ఆర్ కాలేజీ నిర్మాణం చేసారు. పద్మాక్షి టెంపుల్‌కి చెందిన 6.22 ఎకరాలు కబ్జా కాగా, ఆ భూమిలోనే నాటి బీఆర్ఎస్ నేత ప్రధాన అనుచరుడు పెట్రోల్ బంక్ పెట్టేశాడు. ఇందులోని మిగిలిన భూమిలో గ్రేటర్ వరంగల్ బీఆర్ఎస్ కార్పొరేటర్ ఒక విద్యాసంస్థ, ఐటీఐ కాలేజీ, ఇతర భవనాలు కట్టిపారేశారు. వీరపిచ్చమాంబ ఆలయానికి చెందిన 30 గుంటలు కబ్జా కాగా, ఇందులోని 20 గుంటల్లో ఓ కార్పొరేటర్ అపార్టుమెంట్ నిర్మించారు. వేణు గోపాలస్వామి ఆలయానికి చెందిన 1.11 ఎకరాల్లో ఓ స్కూల్, గార్డెన్ ఏర్పాటు కాగా, మిగిలిన భూమి 12 మంది స్వాధీనంలో ఉంది. రంగనాయకస్వామి ఆలయానికి చెందిన 9.32 ఎకరాల భూమి 34 మంది కబ్జాలో ఉంది. రూ. 400 కోట్ల విలువైన 21 ఎకరాల దేవుడి భూమి కబ్జా వ్యవహారంలో పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారిందనే ఆరోపణలున్నాయి. తాము అమ్మిన భూముల్లోనిర్మించిన భవనాలకు దేవాదాయ శాఖ అధికారులు నోటిసులిచ్చి ఖాళీ చేయిస్తే, తమకు డబ్బిచ్చి కొనుక్కున్న వారంతా రోడ్డెక్కి తమ పేర్లు బయటపెడతారని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారు. ఈ వ్యవహారంలో నేతలకు తొత్తులుగా వ్యవహరించిన అధికారులూ అందుకే తూతూ మంత్రంగా నోటీసులిచ్చి కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. కొందరు నేతలు తమ అనుచరులకు భూమిలో వాటా ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో సదరు అనుచరులు దేవాదాయ శాఖ అధికారుల మీద ఒత్తిడి తీసుకొస్తున్నారనీ, ఈ క్రమంలోనే ఒకరిద్దరు ఆఫీసర్లు ఏకంగా ఎండోమెంట్ రికార్డులను మారుస్తున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. సరిగ్గా ఈ సమయంలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రావటంతో అధికారులు ఎన్నికల పనుల్లో బిజీగా ఉండగా, ఖాళీగా ఉన్న తమ భూముల్లో కబ్జాదారులు వేగంగా నిర్మాణాలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కనుక తక్షణం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వ్యవహారం మీద చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలు జరగకుండా ఆదేశాలివ్వాలని గ్రేటర్ వరంగల్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నగరంలో ఎంతో చరిత్ర గల ఆలయాల భూములు నేతల అండతో కబ్జాకు గురవుతున్నా, అధికారులు మామూళ్లు తీసుకుని చూడనట్లు వదిలేశారు.

దేవాలయ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేశారు.

దీనిపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవటంతో మేము లోకాయుక్త కోర్టును ఆశ్రయించాము. అక్రమార్కుల మీద చర్యలకు, అక్రమ నిర్మాణాల తొలగింపుకు కోర్టు ఆదేశాలిచ్చినా, దేవాదాయశాఖ, గ్రేటర్ వరంగల్ అధికారులు నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు తప్ప కఠినమైన చర్యలేమీ తీసుకోవటం లేదు. మరోవైపు దేవుడి భూములు కాపాడాలని పోరాటం చేస్తు?న్న తమను, తమకు సహకరిస్తున్న వ్యక్తులను ఆక్రమణదారులు బెదిరింపులకు గురి చేస్తున్నారు. దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఆలయ భూములను కబ్జా చేసినవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని దేవుడి భూములు కాపాడాలి.

## 21 లక్షల మందికి గ్యాస్ సబ్సిడీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యాస్ సబ్సిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించింది మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు ఫిబ్రవరి 27న ప్రకటించిన విషయం తెలిసిందే. అర్హులైన వారి నుంచి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరించారు. అయితే ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 18 లక్షల మంది లబ్ధి పొందారు. ఇప్పటి వరకు 21 లక్షల మంది గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారు. 2023 ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చింది. తాము అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈగ్యారెంటీలో రెండు హామీలు ఉన్నాయి. వీటిలో ఒకటి ఉచిత బస్సు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఉచిత బస్సును ప్రారంభించారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువతులు, మహిళలు ఆధార్ కార్డు చూపిస్తు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇదే మహాలక్ష్మి పథకంలో రెండో హామీ రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం. దీనిని ఫిబ్రవరి 27న ప్రారంభించారు. అప్పటి వరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తులన్నింటినీ పరిశీలించిన తరువాత 38,33,615 మంది అర్హులుగా తేల్చింది. వీరు ముందుగా గ్యాస్ సిలిండర్ ను అప్పుడున్న ధరకే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత వారి ఖాతాల్లోకి రూ.500 పోను మిగతా మొత్తం రిటర్న్ గా వస్తుంది. గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 18,86,045 మంది ఖాతాల్లోకి రూ.500 మినహా మిగతా మొత్తం నగదు జమ అయింది. ఇంకొందరు రెండో సిలిండర్ తీసుకొని రాయితీ పొందారు. ఇలా మొత్తం 21,29,460 మంది ఖాతాల్లోకి సబ్సిడీ మొత్తం వేసినట్లు పౌరసరఫరాల శాఖ తెలిపింది. అయితే చాలా మంది దరఖాస్తు చేసుకున్నా సబ్సిడీని పొందలేదు. అలాంటి వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఆ ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

# భద్రాద్రి రాముడికి సిరిసిల్ల చీరలు

కరీంనగర్ : సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు సీతారాముల కల్యాణానికి చీరను ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అందిస్తున్నడు. ఈ క్రమంలోనే వెల్ది హరిప్రసాద్ మరో అద్భుతమైన చీరను తన చేనేత మగ్గంపై నేసి అబ్బుర పరిచాడు. చీరపై సీతారాముల కళ్యాణ చిత్రం కనిపించే విధంగా.. అలాగే చీర అంచులో భద్రాద్రి దేవాలయంలో ఉన్న సీతారాముల ప్రతిరూపాలు, శంకు, చక్ర, నామాలు వచ్చేలా రూపుదిద్దాడు. చీర బార్డర్లో జైశ్రీరామ్ పేరు వచ్చే విధంగా నేశారు. ఆరు రోజుల పాటు చేనేత మగ్గంపై శ్రమించి ఈ బంగారు, వెండి, జరి పోగు దారాలతో పట్టు చీరను రూపుదిద్దాడు. ఈ చీర బరువు 800 గ్రాములు ఉంటుంది ఇందులో రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి పట్టు దారాలు ఉన్నాయి. చీర కొంగులో సీతారాముల కళ్యాణం బొమ్మని నేయడం విశేషం. దీన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు అందజేసి సీతారాముల కల్యాణానికి చేరవేసేలా చూస్తున్నాడు. గత సంవత్సరం శ్రీరామ నవమికి కూడా పట్టు పితాంబరం చీరను అందించానని చెప్పారు. ప్రతి సంవత్సరం జరిగే శ్రీ సీతా రాములు కళ్యాణ మహోత్సవానికి పట్టు చీర అందించే అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాడు హరి ప్రసాద్. హరి ప్రసాద్ తనకున్న మేధా శక్తిని కూడగట్టుకొని కార్మిక క్షేత్రంలో ప్రయోగాలు చేయడం మొదలుపెట్టాడు. మొదట అగ్గిపెట్టలో ఇమిడే చీర, సూది రంధ్రంలో దూరే చీర నేసి ఆశ్చర్యానికి గురిచేశాడు. అంతటితో ఆగకుండా దేశంలో ఉన్న ప్రముఖ దేశ, విదేశాల ప్రధానుల నేతల ముఖచిత్రాలు, న్యూజిలాండ్ ప్రధానమంత్రి ముఖచిత్రం వేసి ఆ ప్రధానికి పంపించాడు. భారత రత్న క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ పుట్టినరోజు సందర్భంగా సచిన్ భార్య అంజలి ఫోటోలు మగ్గంపై నేసి అందించాడు. మొన్న దేశంలో జరిగిన జి20 సదస్సు లోగో నేసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అందించి మన్ననలను పొందాడు. 95 ఏపిసోడ్ మన్ కి బాత్?లో హరి ప్రసాద్ నేసిన చేనేత ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పారు మోదీ. ఎప్పుడు ఏదో ఒక ప్రయోగం చేస్తూనే ఉంటాడు. బుల్లి మర మగ్గం తయారు చేసి దానిపై వస్త్రాన్ని వేసి అందరినీ ఆశ్చర్యపడేలా చేశాడు. ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న హరి ప్రసాద్ సిరిసిల్లకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉండాలనే ఉద్దేశంతో కార్మిక, ధార్మిక జిల్లా అయిన "రాజన్న సిరిపట్టు" అని నామకరణం చేసి రాజన్న సిరి పట్టు అనే బ్రాండ్ మీద దేశ,




విదేశాలకు విస్తరించేలా చేశాడు. తెలంగాణ లోనే మొదటి డబుల్ పేటి మర మగ్గం తయారు చేసుకొని అద్భుత ఆవిష్కరణలు చేస్తున్నాడు. దేశ ప్రధాని మన్నలను పొందిన వెల్ది హరిప్రసాద్.. గత సంవత్సరం అయోధ్యలో నిర్మించిన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అరుదైన కానుకను అందజేశాడు.

చేనేత మగ్గంపై 20 రోజుల పాటు శ్రమించి బంగారు పట్టు చీర అంచులో అయోధ్య రామ మందిరం, శ్రీ రామ పట్టాభిషేకం, జై శ్రీరామ్, శ్రీరామ్ అంటూ తెలుగులో వచ్చే విధంగా మరో వైపు బార్డర్‌కు జై శ్రీరామ్ అని హిందీలో వచ్చే విధంగా.. చీర కొంగులో సీతా రాముల ప్రతిబింబం, చీరలో రామాయణంలోని 10 ఘట్టాలు నేయడం జరిగిందన్నాడు. ఇందులో రాముడు జన్మించినప్పటి నుండి పట్టాభిషేకం అయ్యే వరకు రామాయణం ఘట్టాలను నేశాడు. ఈ చీర 900 గ్రాములు ఉంటుందనీ ఇందులో 8 గ్రాముల బంగారం, 10 గ్రాముల వెండి పట్టు దారాలతో మగ్గంతో తయారు చేశాడు. ప్రభుత్వం మరింత చొరవ తీసుకుని చేనేత కళాకారులను అదుకొని ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నాడు

## కమలానికి దూరమవుతున్న నేతలు

మెదక్: బీజేపీలో నేతలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచిన దాదాపు పది మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీని వీడారు. త్వరలోనే మరికొందరు నేతలు పార్టీని వీడుతారనే ప్రచారం జరుగుతోంది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ అంశం శ్రేణులను కలవరపెడుతోంది. రోజురోజుకూ బలహీనమవుతుండటంతో రాష్ట్ర నాయకత్వం ఫోకస్ పెట్టింది. నేతలు చేజారకుండా ఉండేలా ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీ నేతలు సమయం చూసి ఒక్కొక్కరుగా పార్టీ మారుతుండటంతో చాపకింద నీరులా పార్టీ పరిస్థితి తయారైందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అదే ఒక్కసారిగా వెళ్తే బీజేపీ అలర్ట్ అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో హస్తం పార్టీ సైతం ఆచితూచి ఒక్కొక్కరిని పార్టీలోకి లాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత దాదాపు పది మంది అభ్యర్థులు బీజేపీకి గుడ్ బై చెప్పారు. అందులో ప్రధానంగా కూన శ్రీశైలం గౌడ్, పులిమామిడి రాజు, ఆరెపల్లి మోహన్, శ్రీగణేశ్, రవీంద్ర నాయక్, చలమల కృష్ణారెడ్డి, బాబు మోహన్, రథన్ పాండురంగారెడ్డి, జలంధర్ రెడ్డి, మిథున్ రెడ్డి ఉన్నారు. కాగా పార్టీలో కీలకంగా వ్యవహరించిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి సైతం పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆయన వెళ్లాక ఆయన తనయుడు మిథున్ రెడ్డి, రథన్ పాండురంగారెడ్డి, జలంధర్ రెడ్డిని తనవెంట తీసుకెళ్లారు. ఇతర నేతలను కాంగ్రెస్‌లోకి లాక్కెళ్లి పాలమూరు లోక్‌సభలో బీజేపీలో కీలక నేతలు లేకుండా డీకే అరుణను ఒంటరిని చేయాలని ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో తనను ఎలా అయినా ఓడించాలని జితేందర్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో డీకే అరుణకు చెక్ పెడితే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సునాయసమని భావిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా తెలంగాణలో కమలం పార్టీ కనీసం 12 స్థానాల్లో గెలవాలనే లక్ష్యంతో వెళ్తోంది. ఈ తరుణంలో ఒక్కో నేత పార్టీకి గుడ్ బై చెబుతుండటంతో సమస్యగా మారింది. రాష్ట్ర నాయకత్వం పార్టీలో అసంతృప్తులెవరైనా ఉన్నారా? అనే ఆరా తీస్తోంది. చేజారకుండా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే నేతల మధ్య సమన్వయం కోసం కమిటీలు వేశారు. అసంతృప్తులను బుజ్జగించేందుకు నేతలు రంగంలోకి దిగారు. అయినా ఎలాంటి సత్ఫలితాలు ఇవ్వలేదని తెలుస్తోంది. ఇప్పటికే కూన శ్రీశైలం గౌడ్ పార్టీ వీడారు. ఆయన తర్వాత ఇంకొందరు నేతలు పార్టీ వీడుతారనే ప్రచారం జరుగుతోంది. మరి పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా చేజారకుండా ఉండేందుకు రాష్ట్ర నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది చూడాలి.

# సిటీలో భారత్ రైస్ విక్రయాలు..

హైదరాబాద్: ప్రస్తుతం మార్కెట్ లో బియ్యం ధరలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అయితే దేశమంతటా వరి ఉత్పత్తి బాగా పెరిగినప్పటికీ.. బియ్యం ధరలు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయి. అందుకోసం కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం భారత్ రైస్ అందిస్తామని ప్రకటించింది. కేవలం రూ. 29కే సన్నబియ్యం అందిస్తామని చెప్పి 50 రోజులు కావొస్తున్నా.. కేంద్రం నుంచి బియ్యం జాడే ఇప్పటి వరకు లేదు. అయితే అతి తక్కువ ధరకు సబ్సిడీ బియ్యం ఎప్పుడూ వస్తాయా.. అని సామన్యులు, నిరుపేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్నా భారత్ రైస్ కోసమే అందరూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ భారత్ రైస్ అనేది తాజాగా మార్కెట్ లో అందుబాటులోకి వచ్చింది. అలాగే ఈ రైస్ విక్రయాలు అనేవి కొన్ని ప్రైవేట్ సంస్థలు, వ్యాపారుల ద్వారా మొదలయ్యాయి. ఇంతకి ఈ భారత్ రైస్ హైదరాబాద్ లో ఎక్కడ అమ్ముతున్నారంటే.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన భారత్ రైస్ మార్కెట్ లో అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ రైస్ విక్రయాలు అనేవి కొన్ని ప్రైవేట్ సంస్థలు, వ్యాపారుల ద్వారా మొదలయ్యాయి. కాగా, ఈ రైస్ విక్రయ బాధ్యతలను..నేషనల్ అగ్రికల్చరల్ కో?ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కో?ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఎఫ్), కేంద్రీయ భండార్ వంటి సంస్థలకు అప్పగించింది. ప్రస్తుతం భారత్ రైస్ విక్రయాలు అనేవి నాఫెడ్ ద్వా రా గ్రేటర్ పరిధిలోని 24 కేంద్రాల్లో జరుగుతున్నాయి. దాదాపు 15 రోజుల నుంచి ఈ అమ్మకాలు మొదలుపెట్టినట్లు నాఫెడ్ అధికారులు తెలిపారు. ఇక తెలంగాణలో భారత్ రైస్ విక్రయాలను 5 వేల క్వింటాళ్ల వరకు అమ్మకాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా తెలిపారు. కానీ, ఎటువంటి ప్రచారం లేకపోవడంతో.. భారత్ రైస్ అమ్మకాలు ఊపందుకోలేదు. ఈ రైస్ మొదటి రకానికి అయి ఉంటాయని చాలా మంది భావించారని, అన్నం వండిన తర్వాత కాస్త దొడ్డుగా ఉంటోందని వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇక అన్నం రుచిగా ఉంటున్నప్పటికీ.. సన్నగా ఉండకపోవడం వల్ల చాలామంది ఈ రైస్ పై ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలోనే.. ఓ ట్రేడర్ తెలిసిన వారికి పది కిలోల బ్యాగ్‌లను విక్రయించానని తెలిపారు. అయితే పది కిలోల బ్యాగ్‌లను 40 వరకు తెచ్చి, అమ్మడానికి నానా తంటాలు పడ్డానని చెప్పారు. కాగా, రెండోసారి ఎవరూ ఈ బియ్యం తీసుకోలేదన్నారు. అలాగే, కాచిగూడలోని ఓ ట్రేడర్




విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తాను 15 రోజుల నుంచి అమ్మకాలు చేస్తున్నానని, వినియోగదారులకు ముందుగా నమూనా బియ్యం చూపించి విక్రయిస్తున్నానని చెప్పారు. మొదట 10 కిలోల బ్యాగులు 200 తెప్పించి, పూర్తిగా విక్రయించానని, రెండో సారి 100 తీసుకొచ్చినట్లు తెలిపారు. మరి నగరంలో పలు ప్రాంతాల్లో ఈ భారత్ రైస్ ను పంపిణీ చేస్తున్నారు. అయితే ఆ పంపిణీ కేంద్రాలు ఈ కింద విధంగా ఉన్నాయి.

పంపిణీ కేంద్రాలు..

- ఏపీ రైస్ స్టోర్స్, మెట్టుగూడ
- చంద్రమౌళి ట్రేడర్స్, కార్వాన్
- ధనలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, ఎస్ఆర్‌నగర్
- డింగ్‌డాంగ్ సూపర్ మార్కెట్
- గౌతమ్‌రైస్ డిపో, కాప్రా
- జై తుల్జాభవానీ ఏజెన్సీ, లంగర్‌హౌజ్
- మాణిక్య ట్రేడర్స్, ఆర్‌కే పురం
- మురళీ కిరణ్ అండ్ జనరల్ స్టోర్స్, పటాన్‌చెరువు
- ముత్తయ్య గ్రాండ్ బజార్, శేరిలింగంపల్లి
- ఖైసర్ కిరాణా అండ్ జనరల్ స్టోర్, హైదరాబాద్
- సాయిదీప్ సూపర్ స్టోర్స్, మెదక్
- సిర్వి ట్రేడర్స్, బోడుప్పల్
- శంకర్ ట్రేడింగ్ కంపెనీ, సికింద్రాబాద్
- శ్రీ గోవిందా ట్రేడర్స్, కాచిగూడ
- శ్రీ వీరభద్ర ట్రేడర్స్, కవాడిగూడ
- శ్రీ అంబ ట్రేడర్స్, హైదరాబాద్
- శ్రీ బాలాజీ రైస్ డిపో, రాంనగర్
- శ్రీ సాయిబాబా రైస్ డిపో, కార్వాన్
- సాయిశివ రైస్ ట్రేడర్స్, కర్మన్‌ఘాట్
- శ్రీ సాయి ట్రేడర్స్, కొత్తపేట
- శ్రీ ట్రేడర్స్, చందానగర్
- ఉజ్వల్ ట్రేడర్స్, మల్లేపల్లి
- ఉప్పు రాజయ్య ట్రేడర్స్, షాపూర్‌నగర్
- రిలయన్స్, దేవరయంజాల్

## ఇద్దరు బైకు దొంగలు అరెస్టు

సికింద్రాబాద్: ఇన్‌స్టా గ్రామ్ లో ఫేమస్ కావాలనుకున్నారు.. అందుకోసం ద్విచక్ర వాహనాలను చోరీ చేసి రోడ్లపై విన్యాసాలు చేస్తూ రీల్స్ చేసి అప్ లోడ్ చేయడం ప్రవృత్తిగా మార్చుకున్న వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిసిపి రోహిణి ప్రియ దర్శిని తెలిపారు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డ ఇద్దరు యువకులు ఇన్ స్టా పరిచయమయ్యారు. నగరంలో ద్వి చక్ర వాహనాలను దొంగిలించి అదే వాహనాల తో ఇన్‌స్టా గ్రామ్ లో పోస్టులు పెట్టడంతో పోలీసులకు చిక్కారు. ఇన్‌స్టాగ్రామ్ లో రీల్స్ చేయడం కోసం ద్విచక్ర వాహనాలను అపహరిస్తున్న ఇద్దరు వ్యక్తులను బేగంపేట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

నిందితుల నుండి 9 ద్వి చక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నట్లు ఉత్తర మండల డి సి పి రోహిణి ప్రియదర్శిని తెలిపారు. నగరంలో వివిధ ప్రాంతాలలో నిలిపి ఉన్న వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. చంద్రయాణ గుట్ట కు చెందిన ఇబ్రహీం తో పాటు మరో మైనర్ బాలుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నట్లు వెల్లడించారు.

# ఆపరేషన్ ఆకర్ష్... కు హస్తం

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో చేరికలపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టిసారించింది. అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన నేతలను పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ నేతలు నిర్ణయించారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉన్నారు. అయితే, జిల్లాలోని కాంగ్రెస్ ముఖ్యనేతలు అడ్డపడుతున్నారు. అదిలాబాద్ జిల్లాలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి చేరికను స్థానిక నేతలు అడ్డుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ చేరికకు స్థానిక పార్టీ నేతలు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు హైదరాబాద్ లో సంగిశెట్టి జగదీశ్, రంగారెడ్డి జిల్లాలో దండం రామ్ రెడ్డి వంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. పలు జిల్లాల్లో ఇతర పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందు వస్తున్నప్పటికీ స్థానిక ముఖ్యనేతలు అడ్డు చెబుతుండటంతో వారి చేరికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. తాజాగా అన్ని స్థాయిల్లో నేతలను పార్టీలో చేర్చుకోవాలని కేసీ వేణుగోపాల్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వస్తున్న నేతలకు అడ్డుచెప్తే బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉందని, ఆ అవకాశం ఇవ్వకుండా కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న వారిని పార్టీలోకి ఆహ్వానించాలని పార్టీ నేతలకు వేణుగోపాల్ సూచించారు.

దీంతో ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నిస్తున్న నేతలకు లైన్ క్లియర్ అయినట్లయింది. పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మెజార్టీ సీట్లు గెలుచుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక.. ప్రచారం వ్యూహం అంత బానే ఉన్నా.. సర్వే రిపోర్టులు మాత్రం కాస్త తేడా కొడుతున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో క్యాస్ట్ ఈక్వేషన్‌పై పార్టీ నేతల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అలర్ట్ అయ్యారు. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. మూడు ఎస్సీ రిజర్వ్ సీట్లలో రెండు మాల సామాజిక వర్గానికి, మరొకటి మాదిగ ఉపకులానికి దక్కడంతో.. సొంత పార్టీ నేతలు మోత్కుపల్లి నర్సింహులు పిడమర్తి రవి వంటి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ అయితే మాదిగలకు కాంగ్రెస్ వ్యతిరేకం అంటూ తూర్పారబట్టారు. ఇక తక్కువ సీట్లు ఇచ్చారంటూ బీసీ నేతలు గుర్రుగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ తనకు ఖమ్మం నుంచి అవకాశం కల్పించాలని గట్టి పట్టు పడుతున్నారు. పార్లమెంటు సీట్ల కేటాయింపులో సోషల్ ఇంజనీరింగ్ అంశం చర్చనీయాంశంగా మారుతుండడంతో.. పెండింగ్ లో ఉన్న మూడు సీట్ల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు రేవంత్.

# జెడ్పీ చైర్మన్ రోడ్ల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది

### -మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంథని: ఇన్ని సంవత్సరాలు రోడ్ల గురించి మాట్లాడనీ పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఇప్పుడు వచ్చి రోడ్లు హెవి లోడ్ తో డ్యామేజ్ అవుతున్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మంథని పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు మంథని- పెద్దపెల్లి ప్రధాన రహదారి పై రోడ్లను వారు పరిశీలించారు. సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పై పుట్ట మధు వ్యాఖ్యలను వారుఏకధాటిగా ఖండించారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలీ ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకుల ప్రవీణ్, ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ లుపాత్రికేయులతో మాట్లాడుతూదొంగే దొంగ అన్నట్లుంది ఉంది పుట్టమదు తీరు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచిన కాలంలో ఇసుక క్వారిలకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వహయాం లో నాణ్యత లేని రోడ్లు వేసి డబ్బులు దండుకున్నది నీవు కాదా, నీ దగ్గర బంధువులే కదా కాంట్రాక్టర్లు అని అన్నారు. 10 సంవత్సరాలుగా మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా వసుళ్ళకుపాల్పడి ఇప్పుడు ఆ కమిషన్లు రావడంలేదని రోడ్డు మీదకు వచ్చి నీ అక్కసు వెళ్లగక్కుతున్నావని అన్నారు.

మీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చిందని, నీ కనుసన్నులనే ఇక్కడున్న ఇసుకక్వారీలు ఓవర్ లోడ్ తో మరియు వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక దందాలు చేసి సొమ్ము చేసుకున్నది నువ్వు కదా అని అన్నారు. మా నాయకులు శ్రీధర్ బాబు గారి పైన శ్రీను బాబు గారి పైన అసత్యపుఆరోపణ చేస్తే ఉరుకునేది లేదని ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలు శివ, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పెంటరి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదల వెంకన్న , జిల్లా కార్యదర్శి జనగామ నరసింగరావు, ఐఎన్టియుసి జాతీయకార్యదర్శి పేరవేన లింగయ్య యాదవ్, మంథని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని రాకేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరేళ్ల కిరణ్ గౌడ్, బీసీ సెల్ నాయకులు మంథని సురేష్, పర్షవేణ మోహన్ యాదవ్, మాజీసర్పంచ్లు చెనవేణ సదానందం,నాగుల రాజయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంకి వంశీ, ఆరేల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పోరెడ్డి తిరుపతి రెడ్డి,పెయ్యాల సురేష్, రెపాక లక్ష్మణ్, ఎండీ జఫర్, సవాయిగట్టయ్య,చట్లపల్లి సంతోష్,ఉట్ల అనిల్ రెడ్డి లతో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంశీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల చేయాలి

### కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం
### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని బంధంపల్లి లో గల స్వరూప గార్డెన్స్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి నాయకుల, కార్యకర్తల సన్నాహక సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా గడ్డం వంశీ ని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి , జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి పాక్స్ చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ పాక్స్ చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సగరవంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణ రావు లు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన వంశీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, అలాగే రైతుల పంటల ఎండుతున్నా యని బిఅర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సమాజం కాదని, అలాగే వర్షాకాలం అయిపోయిన తర్వాత కాంగ్రెస్ అధికారం లోకి వచ్చింది. కొత్త బిచ్చగాళ్ల లాగా బిఅర్ఎస్ నేతలు ప్రవర్తిస్తు న్నారన్నారు. రైతుల పంట ను చివరి గింజ వరకు ఎలాంటి తరగు లేకుండా కొంటామ న్నారు. గత ప్రభుత్వనీ సహజ వనరులను అమ్ముకొని దోచుకున్నారని, 10 ఏళ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నపుడు మీరు ఎం చేశారని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. మానేరు వాగు నుండి ఇసుక ను గొంతులో ప్రాణం ఉండంగ అసరమైతే ఎమ్మెల్యే పదవులను వదులుకుంటాం తప్ప ఇసుకను తీయనివ్వం అన్నారు. ఎవరికి తలవచ్చును, ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటామన్నారు. పత్తిపాక రిజర్వాయర్ కట్టి ఈ ప్రాంత చివరి ఆయకట్టు వరకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి: నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు మూడు అంచెలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేపట్టామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి డిసిపి చేతనతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ నామినేషన్స్ ప్రక్రియలో చేయవలసిన భద్రత ఏర్పాట్లను, ఎంట్రెన్స్, ఎగ్జిట్ దారులు, పార్కింగ్ ఏర్పాటు, మీడియా పాయింట్ ఏర్పాట్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉ ంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మ్డ్, సివిల్ ఫోర్స్ తో మూడు అంచెలా భద్రత ఏర్పాటు చేయడం జరిగింది అని సీపీ తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి,ఎస్ఐ లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో ఇప్పుడు కాక... ఇంకెప్పుడు

### ఓటింగ్ శాతాన్ని అంచనా వేస్తున్న కమలం

హైదరాబాద్: పాతబస్తీలో సుమారు నాలుగు దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ ప్రాభవం తగ్గుతోందా? అంటే అవుననే సమాధానాలు వినబడుతున్నాయి. గత ఎన్నికల వరకు ఓల్డ్ సిటీలో ఎంఐఎం విజయంపై ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవు. అయితే నెలల క్రితం ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత పాతబస్తీలో ఎంఐఎంకు చెక్‌పెట్టడం కష్టమేమీకాదనే అభిప్రాయానికి రాజకీయ పార్టీలు వచ్చినట్లుగా కనబడుతోంది. శాసనసభ ఎన్నికలలో యాకుత్‌పురా నియోజకవర్గంలో ఎంఐఎం చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా విజయం సాధించగా గోషామహల్‌లో బీజేపీ గెలుపును నిలువరించలేకపోయింది. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం డీలిమిటేషన్ 2008లో జరిగింది. 1996లో జరిగిన ఎంపీ ఎన్నికలలో ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పోటీ చేసి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ చేతిలో 73,273 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

2004, 2009, 2014, 2019లలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అసదుద్దీన్ ఒవైసీ వరుస విజయాలు సాధిస్తూ వస్తున్నారు. అంతకు ముందు అతని తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 1984, 1989, 1991, 1996, 1998, 1999 వరసగా ఆరు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. 2019లో లోక్ సభకు జరిగిన ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ 58.95 శాతం ఓట్లతో గెలుపొందారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంఐఎంకు ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నప్పటికీ ప్రత్యర్థులు కూడా ప్రభావం చూపుతుండడంతో ఈ పర్యాయం ఆ ఘనత నిలబెట్టుకుంటుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ లోక్ సభ పరిధిలో బోగస్ ఓట్లు అధికంగా ఉన్నాయని ఎన్నికల బరిలో ఉన్నఇతర పార్టీల అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ముందు ఎంఐఎం పార్టీ వేల సంఖ్యలో బోగస్ ఓట్లు నమోదు చేయించిందని, వారిని గుర్తించి ఏరివేయాలని బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత మొదటి నుంచి డిమాండ్ చేయడం పరిస్థితికి అద్దంపడుతోంది. బోగస్ ఓట్ల ఏరివేతతో పాటు హిందువుల ఓట్లు బీజేపీకి పడితే గెలిచే అవకాశాలు ఉన్నాయనే విశ్లేషణలో ఆమె ఉన్నారు. దీనికితోడు అయోధ్యలో శ్రీరామమందిరం నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట అనంతరం హిందూ ఓటర్లలో మార్పు వచ్చిందని బీజేపీ బలంగా నమ్ముతోంది. పాతబస్తీలో ఎంఐఎంను ఓడించడానికి ఇంతకు మించిన అవకాశం ఇప్పుడుకాకపోతే మరెప్పుడు రాదని బీజేపీ అభ్యర్థి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇది హిందువులను కూడా ఆలోచింపజేయడం శుభసూచకంగా భావిస్తూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా పాతబస్తీలో ఎంఐఎంను గట్టిగా ఎదుర్కొనేది బీజేపీ ఒక్కటేననేది ఓటర్లలోకి తీసుకువెళ్లేందుకు ఆ పార్టీ అభ్యర్థి కృషి చేస్తున్నారు. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషిస్తూ బీజేపీ అభ్యర్థి ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. పూర్తి పాతబస్తీ ఓటర్లతో కూడిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మలక్‌పేట్, కార్వాన్, గోషామహల్, చార్మినార్, చాంద్రాయణ్‌గుట్ట, యాకుత్‌పురా, బహదూర్‌పురా సెగ్మెంట్లు ఉన్నాయి. మొత్తం ఏడింటిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యర్థులు ఎంఐఎంకు గట్టిపోటీనిచ్చారు. గోషామహల్ నియోజకవర్గాన్ని బీజేపీ మరోమారు నిలబెట్టుకుంది. ఇక్కడ ఎంఐఎం పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా అభ్యర్థిని బరిలోకి దించలేదు. అయినా బీజేపీ గెలుపును నిలువరించలేకపోయారు. అలాగే యాకుత్‌పురాలో ఎంబీటీ కూడా గట్టి పోటీనిచ్చింది. యాకుత్‌పురాలో ఎంఐఎం కేవలం 878 స్వల్ప ఓట్ల తేడాతో గెలుపొందింది. ఇక్కడ ఎంఐఎం అభ్యర్థి జాఫర్ హుసేన్‌కు 32.86 శాతంతో 46,153 ఓట్లు, ఎంబీటీ అభ్యర్థి అమ్జదుల్లాఖాన్ 45,275 ఓట్లు పొందారు. బీజేపీ అభ్యర్థి ఎన్.వీరేంద్రబాబు యాదవ్ 15.92 శాతంతో 22,354 ఓట్లు సాధించారు. కార్వాన్ నియోజకవర్గంలో ఎంఐఎం అభ్యర్థి 83,388 ఓట్లు సాధించారు. అయితే ఇక్కడి నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అమర్‌సింగ్ 41,402 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి ఐందాల కృష్ణయ్యకు 29,194, కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజ్రి 18,160 ఓట్లు పొందారు. మలక్‌పేట్ నియోజకవర్గంలో ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బిన్ బలాలాకు 55,805 ఓట్లు పోలయ్యాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి అక్బర్ 29,699, బీజేపీ అభ్యర్థి సామ సురేందర్ రెడ్డి 23,731, బీఆర్ఎస్ అభ్యర్థి టీ.అజిత్ రెడ్డి 18,646 ఓట్లు సాధించారు. అయితే చార్మినార్, బహదూర్‌పురా, చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గాలలో మాత్రం ఎంఐఎం తన పట్టును నిలబెట్టుకోగా ఎంఐఎం బలం, బలహీనతలపై బీజేపీ దృష్టిసారించడం రాబోయే ఎన్నికలలో హైదరాబాద్ పార్లమెంట్ ఫలితం ఎలా ఉండబోతుందనేది అందరిలో ఆసక్తిని కల్గిస్తోంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో స్టార్స్...

హైదరాబాద్: మనదేశంలో సినీ నటులు రాజకీయాల్లోకి రావడం కొత్తేమీ కాదు. నాటి ఎంజీఆర్, ఎన్టీఆర్ నుంచి నేటి పవన్ కళ్యాణ్ దాకా రాజకీయాలలో రాణిస్తున్న వారే. వెండి తెరపై అశేషమైన ప్రజాభిమానాన్ని సంపాదించుకోవడం.. ఆ తర్వాత రాజకీయాల్లోకి రావడం సర్వసాధారణ అంశంగా మారింది. ఇటీవల తమిళనాడులో విజయ్ అనే నటుడు కూడా రాజకీయాల్లోకి వచ్చారు. కొత్త పార్టీ కూడా ఏర్పాటు చేశారు. త్వరలో ఆ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తన పార్టీ తరఫున పోటీ చేయబోతున్నట్టు ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. అయితే ఇలా రాజకీయాల్లోకి వచ్చిన నటులందరూ విజయవంతం కాలేదు. కొందరు మధ్యలోనే రాజకీయాలను వదిలేస్తే.. ఇంకా కొంతమంది తమ పార్టీలను ఇతర పార్టీల్లో విలీనం చేశారు. ఇక ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలను చూసుకుంటే.. చాలామంది సినీ తారలు ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇంతకీ ఎవరెవరు పోటీ చేయబోతున్నారో ఈ కథనంలో తెలుసుకుందాం.

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మండి పార్లమెంటు స్థానం నుంచి బాలీవుడ్ నటి కంగనా రనౌత్ తొలిసారి భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు.. మొదటినుంచి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్న ఆమె బిజెపిలో చేరకముందే ఆ పార్టీ టికెట్ దక్కించుకోవడం విశేషం. మీరట్ స్థానం నుంచి టీవీల్లో రాముడి పాత్రలు పోషించిన అరుణ్ గోవిల్ భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. రేసుగుర్రం సినిమాలో విలన్ గా నటించిన రవి కిషన్ గోరక్ పూర్ ప్రాంతం నుంచి మరోసారి ఎంపీగా పోటీ చేస్తూ, తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. యమదొంగ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి నాట్యం చేసిన పంజాబీ మహిళ నవనీత్ కౌర్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచి వరుసగా రెండోసారి ఎంపీగా పోటీ చేస్తోంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హుబ్లీ నుంచి భారతీయ జనతా పార్టీ తరఫున సినీనటి లాకెట్ చటర్జీ పోటీలో ఉంది. ఆమెకు ప్రత్యర్థిగా టీఎంసీ సినీనటి రచనా బెనర్జీ రంగంలోకి దింపింది. రచన ఇదివరకు తెలుగు సినిమాల్లో నటించింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ఘటల్ పార్లమెంటు స్థానం నుంచి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దీపక్ అధికారి మూడవసారి బరిలోకి దిగాడు. ఆయనకు పోటీగా భారతీయ జనతా పార్టీ సినీనటుడు హిరణ్మయి చటోపాధ్యాయ ను రంగంలోకి దిగింది. పశ్చిమ బెంగాల్లోని అసన్ సోల్ నియోజకవర్గం నుంచి బాలీవుడ్ సీనియర్ నటుడు శత్రుఘ్న సిన్హా టీఎంసీ నుంచి పోటీలో ఉన్నారు. నార్త్ ఈస్ట్ ఢిల్లీ నుంచి భోజ్ పురి నటుడు మనోజ్ తివారి బిజెపి అభ్యర్థిగా మూడోసారి తలపడుతున్నారు. ఉత్తర ప్రదేశ్ లోని అజం గడ్ స్థానం నుంచి భోజ్ పురి నరుడు దినేష్ లాల్ యాదవ్ వరుసగా రెండవసారి బిజెపి తరఫున పోటీ చేస్తున్నారు తమిళనాడులోని విరుద్ నగర్ స్థానం నుంచి తెలుగు తమిళ సీనియర్ నటి రాధిక బిజెపి తరఫున పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో దివంగత నటుడు విజయ్ కాంత్ కుమారుడు విజయ్ ప్రభాకర్ ఏఐఏడీఎంకే మద్దతుతో డీఎండీకే తరఫున పోటీ చేస్తున్నారు. కేరళ రాష్ట్రంలోని త్రిశూర్ నుంచి మలయాళ సీనియర్ నటుడు సురేష్ గోపి బీజేపీ తరఫున పోటీలో ఉన్నారు. ఒడిశాబొల్లం గిరి నుంచి ప్రముఖ నటుడు మనోజ్ మిశ్రా కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. కడలూరు నుంచి బిజెపి తరఫున సినీ నటుడు తంగర్ బచన్ పోటీ చేస్తున్నాడు.

# నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ర్యాలీలు నిషేధం

ఖమ్మం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వీపి గౌతమ్ మీడియా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారికి నామినేషన్ లపై సూచనలు, సలహాలు ఇచ్చాం. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ర్యాలీలు నిషేధం, 100 మీటర్ల లోపలికి మూడు వాహనాలు అనుమతి వుంటుంది. నామినేషన్ పద్ధతి చట్టంలో ఉన్నట్లుగానే పొందు పరచాలి, కొత్త పద్ధతి కూడా వచ్చింది గమనించి దానిని పొందు పరచాలి. నామినేషన్ లో కొంచెం తప్పులు దొర్లినా వారి నామినేషన్ రిజెక్షన్ కు గురవుతుంది. నామినేషన్ దాఖలు చేసే ప్రదేశం పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుంది. నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఉంటారు. నామినేషన్ సరిగా పొందుపరచని వారికి, సరిగా పొందు పరచలేదని సూచిస్తాం. ఇండిపెండెంట్ అభ్యర్థులకు 10 మంది మద్దతు దారులు ఉండాలి, వారిని మొదట 5 మంది తర్వాత ఐదుగురితో నాకు ప్రోపోస్ చేయాలి. ఈ నెల 25న నామినేషన్ చివరి రోజు, 26న స్కృ?ట్నింగ్, 28న ఆదివారం సెలవు దినం, 29న విత్డ్రాల్, మే 13న ఎన్నికలు, జూన్ 4న ఫలితాలు. నామినేషన్ దాఖలు చేసేందుకు 7 రోజులు సమయం ఉంది, చివరి రోజు జనరల్ అబ్జర్వర్ ఉంటుంది. చివరి నిమిషం వరకు నామినేషన్ దాఖలు చేయకుండా ఉండకండి. ఈసి చెప్పేది ఒక్కటే చిన్న విషయాలకు నామినేషన్ రిజెక్ట్ చేయకూడదు. అఫిడఫిట్ లో ఫాల్స్ సమాచారం ఇచ్చిన ఆ నామినేషన్ రిజెక్ట్ చేసే అవకాశం లేదు, వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతై నామినేషన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుంది, గేట్ వరకు ర్యాలీలు వంటి వాటికి అనుమతి ఉంటుంది. జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ రాష్టానికి రెండు చెక్ పోస్ట్ లు ఉన్నాయి. ఎన్నికల సమయంలో గొడవలు, డబ్బు పంచిన మాకు సమాచారం ఇవ్వండి వారిపై మేము చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు మద్యం ఎక్కువగానే పట్టుకున్నామని వెల్లడించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో ఈ నెల 18 న నామినేషన్ పత్రాలు తీసుకుంటాం. చివరి తేదీ ఏప్రిల్ 25 న ఉంటుంది. మధ్యలో ఈ నెల 21 సెలవు దినం ఉంటుంది. ఈ సమయంలో మాత్రమే నామినేషన్ పత్రాలు స్వికరిస్తాం, మిగతా రోజుల్లో నామినేషన్ పత్రాలు తీసుకోవడం కుదరదు.

నామినేషన్ పత్రాలపై స్కృ?ట్నింగ్ చేస్తాం, ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అని అందులో తేలుతుంది. మే 13న ఎన్నికలు జరుగుతాయి, జూన్ 4న ఫలితాలు వెలువడుతాయి. ఎన్నికలు జరిగిన నాటి నుండి ఫలితాలు వెలువడే వరకు ఈవిఎం లను భద్రపరుస్తాం. నామినేషన్ విషయంలో హెల్ప్ డెస్క్ కూడ ఏర్పాటు చేశాం. అభ్యర్థి ఎవరు ఉంటారో వారికి ఒక నిర్ణీత నగదు మాత్రమే ఖర్చు చేయాలి, నామినేషన్ దాఖలు చేసే ముందు రోజు అభ్యర్థి బ్యాంక్ అకౌంట్ తెరవాలి. నామినేషన్ దాఖలు చేసే వ్యక్తులు 25 వేల రూపాయలు నగదు డిపాజిట్ చేయాలి, ఎస్సీ, ఎస్టీ లకు రిజర్వేషన్ ఉంటుంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి దేశంలో ఎక్కడైనా ఓటు కలిగి ఉండాలి, వారికి ఎలక్టోరోల్ సర్టిఫికేట్ ఉండాలని అన్నారు.

# వెండి తెర రాముడులెందరో?

వాల్మీకి రచించిన ఇతిహాసగాథ రామాయణాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే పలు చిత్రాలు తెరకెక్కి అఖండ విజయాన్ని అందుకున్నాయి. చలనచిత్ర రంగంలో తొలిసారి రాముడిగా కనిపించి అలరించిన నటుడు యడవల్లి సూర్యనారాయణ. 1932లో వచ్చిన పాదుకా పట్టాభిషేకం మూవీలో సూర్యనారాయణ రాముడిగా కనిపించారు. బాదామి సర్వోత్తం దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం తెలుగులో రెండో టాకీ చిత్రంగా తెరకెక్కింది. ఈ సినిమా తరువాత 1944 లో వెండితెరకు రెండో రాముడిగా పరిచయమైంది అక్కినేని నాగేశ్వరరావు .అక్కినేని హీరోగా పరిచయం అవుతూ చేసిన మొదటి సినిమాలోనే రాముడిగా కనిపించారు. ఘంటసాల బలరామయ్య డైరెక్ట్ చేసిన ఈ సినిమా.. శ్రీ సీతారామ జననం పేరుతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా తరువాత 1945 లో పాదుకా పట్టాభిషేకం పేరుతోనే సి ఎస్ ఆర్ ఆంజనేయులు రాముడిగా కనిపిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇక ఈ చిత్రాలు తరువాత ఎన్టీఆర్ శకం మొదలైంది. రాముడిగా సీనియర్ ఎన్టీఆర్ ని ప్రజలు ఆరాదించేలా నటించి మెప్పించారు. మొట్ట మొదటిగా 1959 లో సంపూర్ణ రామాయణం సినిమాలో ఎన్టీఆర్ రాముడిగా నటించారు. 1958లో విడుదలైన ఈ సినిమా 200 రోజులకు పైగా థియేటర్లలో ఆడింది. ఇదే చిత్రాన్ని రామాయణ్ అనే పేరుతో హిందీలో విడుదల చేశారు. ఇక, ఈ సినిమా నిడివి 3 గంటల 24 నిమిషాలు. అలాగే లవకుశ, రామదాసు, శ్రీరామాంజనేయ యుద్ధం చిత్రాల్లో కూడా రాముడిగా కనిపిస్తూ వచ్చారు. రాముడిగా కనిపించడమే కాదు రాముని కథని దర్శకుడిగా కూడా తెరకెక్కించారు రామారావు.

ఎన్టీఆర్ దర్శకుడిగా చేసిన రామకథలు.. శ్రీరామ పట్టాభిషేకం, సీతారామ కల్యాణం. శ్రీరామ పట్టాభిషేకంలో ఆయనే రాముడిగా కనిపిస్తే, సీతారామ కల్యాణం సినిమాలో మాత్రం హరనాథ్ రాముడిగా చేశారు. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ రావణుడి పాత్రలో కనిపించారు. హరనాథ్ ఈ సినిమా తరువాత శ్రీరామకథ చిత్రంలో కూడా రాముడిగా కనిపించి అలరించారు. సీతాదేవి – శ్రీరాముడి పరిణయాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన చిత్రం సీతారామ కల్యాణం ఎన్టీఆర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో గీతాంజలి, హరనాథ్... జానకి రాములుగా కనిపించారు. రావణాసురుడిగా ఎన్టీఆర్ కనిపించి.. తన నటనతో మెప్పించారు. సీతారాముల జననం.. వాళ్ల పరిణయం.. వంటి ఘట్టాలను ఈ సినిమాలో చూపించారు. ముఖ్యంగా శ్రీ సీతారాముల కల్యాణం చూద్దం రారండి అంటూ వచ్చే పాట అజరామరం. 1961లో విడుదల ఈ సినిమా 8వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా మెరిట్ సర్టిఫికేట్ అందుకుంది. ఇదే చిత్రాన్ని తమిళంలోనూ డబ్ చేశారు. అలాగే 1968లో వచ్చిన వీరాంజనేయ సినిమాలో కాంతారావు, 1976లో దర్శకుడు బాపు తెరకెక్కించిన సీతా కల్యాణంలో రవికుమార్.. శ్రీరామచంద్రులుగా కనిపించి ఆకట్టుకున్నారు. బాపు దర్శకత్వంలోనే 1971లో వచ్చిన సంపూర్ణ రామాయణంలో టాలీవుడ్ సోగ్గాడు శోభన్‌బాబు రాముడి పాత్రలో నటించి మెప్పించారు. ఈ చిత్రాలు తరువాత దాదాపు దశాబ్దాలు పూర్తి అయ్యిన తరువాత మళ్ళీ వెండితెర పై రాముడి పాత్ర కనిపించింది. ఇక ఆ పాత్రని జూనియర్ ఎన్టీఆర్ పోషించడం విశేషం. 1997లో గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన బాల రామాయణంలో జూనియర్ ఎన్టీఆర్ రాముడిగా కనిపించాడు. ఈ చిత్రం నేషనల్ అవార్డుని కూడా అందుకోవడం విశేషం. ఆ తరువాత నాగార్జున నటించిన శ్రీ రామదాసు సినిమాలో సుమన్ రాముడిగా కనిపించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఇక కోడిరామకృష్ణ డైరెక్షన్ లో వచ్చిన దేవుళ్లు సినిమాలో ఒక పాటలో శ్రీకాంత్ కాసేపు రాముడిగా కనిపించి అలరించాడు. సీనియర్ అండ్ జూనియర్ ఎన్టీఆర్ లు తరువాత నందమూరి కుటుంబం నుంచి రాముడిగా కనిపించింది బాలకృష్ణ . బాపు తెరకెక్కించిన శ్రీ రామరాజ్యం చిత్రంలో నీలమేఘశ్యాముడిగా బాలయ్య ఆకట్టుకున్నాడు. ఈ చిత్రం 2011 లో రిలీజ్ అయ్యింది. 12 ఏళ్ళ తరువాత మళ్ళీ వెండితెర పై రామ కథ తెరకెక్కింది. ఈసారి రాముడిగా ప్రభాస్ అలరించాడు. ఆదిపురుషుడిగా మెప్పించాడు

# అంగరంగ వైభవంగా 'పారిజాత పర్వం' ప్రీరిలీజ్ ఈవెంట్



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మించిన హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పారిజాత పర్వం'. 'కిడ్నాప్ ఈజ్ ఎన్ ఆర్ట్' అనేది ట్యాగ్ లైన్. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. యాక్షన్, కిడ్నాప్ డ్రామా, ఫన్ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ను మేళవించి రూపొందించిన ఈ సినిమా ఏప్రిల్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సోమవారం సాయంత్రం హైదరాబాద్ దసపల్లా హోటల్ లో అంగరంగ వైభవంగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించింది. 'పారిజాత పర్వం ప్రీ కిడ్నాప్ ఈవెంట్' పేరుతో వెరైటీగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'పారిజాత పర్వం' బిగ్ టికెట్ ను చీఫ్ గెస్ట్, స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ గారు లాంచ్ చేశారు.

ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ రాంబాబు గోసాల మాట్లాడుతూ.."ఈ సినిమాలో నేను 'ఊ కొడతారా ఉలిక్కిపడతారా' సాంగ్ రాశాను. ఇంత మంచి పాట నాతో రాయించినందుకు సంతోష్ కంభంపాటి గారికి, అలాగే అనంత్ సాయి గారికి థ్యాంక్యూ. ప్రొడక్షన్ విలువలు చాలా బాగున్నాయి. మ్యూజిక్ చాలా ట్రెండీగా ఉంది. ఈ సినిమా టీమ్ అందరికీ బిగ్గెస్ట్ హిట్ అవుతుందని నమ్ముతున్నా. ఈ నెల 19న అందరూ ఈ సినిమా చూడాలని కోరుతున్నా."

మ్యూజిక్ డైరెక్టర్ రి మాట్లాడుతూ.."నాకు ఈ అవకాశం ఇచ్చిన సంతోష్ గారికి థ్యాంక్స్. ఈ సినిమాలో ఐదు పాటలున్నాయి. ఈ సినిమాలో శ్రద్ధా ఒక పాట పాడారు. ఫస్ట్ ఆమె పాడుతుందనగానే షాక్ అయ్యా. కానీ ఆమె చాలా బాగా పాడి సర్‌ప్రైజ్ చేశారు. మా నిర్మాతలకు థ్యాంక్యూ. ఇందులో హర్ష, సునీల్ గారి కామెడీ చాలా బాగా వచ్చింది. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి".

ఆర్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ.."కో ప్రొడ్యూసర్ అనంత్ గారి ఆధ్వర్యంలో, డైరెక్టర్ సంతోష్ గారి సూచనల మేరకు ఆర్ట్ వర్క్ చేశాను. సినిమా చాలా బాగా వచ్చింది. అందరూ చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నా".

నటుడు గుండు సుదర్శన్ మాట్లాడుతూ.."ఇక్కడ అందరి చేతుల్లో గన్నులు ఉన్నాయి. అయితే కనిపించని గన్ ఒకటి ఉంది. దాని పేరు పెన్ను. అది మా డైరెక్టర్ సంతోష్ కంభంపాటిది. అందరికీ గన్స్ ఇచ్చారు. నేను అందులో ఒక బులెట్‌ని. సునీల్ గారు ఒక ఏకే47. శ్రద్ధాదాస్ గారు ఒక మిస్సైల్, వైవా హర్ష ఫుల్ ఆఫ్ ఫన్ బులెట్స్ నింపుకుని రెడీగా ఉన్నాడు. ఈ ఈవెంట్ కు ప్రీ కిడ్నాప్ ఈవెంట్ అని పేరు పెట్టడంలోనే డైరెక్టర్ క్రియేటివిటీ ఏంటో అర్థం చేసుకోవచ్చు. నిర్మాతలకు ఇదొక అద్భుతమైన విజయాన్నివాలని కోరుకుంటూ అందరికి బెస్ట్ విషెస్".

ఎడిటర్ శశాంక్ ఉప్పుటూరి మాట్లాడుతూ.."ముఖ్య అతిథిగా వచ్చిన విశ్వప్రసాద్ గారికి థ్యాంక్యూ. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్, నిర్మాతలకు థ్యాంక్యూ. ఎడిటింగ్‌లో కొన్ని సీన్స్ కట్ చేయడానికి కూడా నాకు ఇబ్బంది కలిగింది. వైవా హర్ష రష్ చూసే నేను చాలా నవ్వుకున్నా. సినిమా చూసి మీరు చాలా ఎంజాయ్ చేస్తారని అనుకుంటున్నా".

డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ.."ఈ సినిమా నేను చూశాను. నాకు చాలా కాన్ఫిడెన్స్ వచ్చింది. ఈ సినిమాను మేము ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నాం. 125కు పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేస్తున్నాం".

సహ నిర్మాత అనంత్ సాయి మాట్లాడుతూ.."ఈ సినిమా స్టార్ట్ అవడానికి కారణం శ్రద్ధాదాస్, సునీల్ గారు. వాళ్లిద్దరూ ఓకే చెప్పిన వెంటనే సినిమా మొదలు పెట్టాం. ఒక పది పదిహేను నిమిషాలు తప్ప సినిమా మొత్తం నవ్వుతూనే ఉంటారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది."

వైవా హర్ష మాట్లాడుతూ.."ముఖ్య అతిథిగా వచ్చిన నిర్మాత విశ్వప్రసాద్ గారికి స్పెషల్ థ్యాంక్స్. ఇలాంటి వాళ్ల సపోర్ట్ ఎంతో ఎంకరేజ్‌మెంట్ గా ఉంటుంది. రెగ్యూలర్ సినిమాలు కాకుండా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు రావాలంటే నిర్మాతలకు గట్స్ ఉండాలి. నేను చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశా. అన్ని రకాల ఏజ్ గ్రూప్ వాళ్లు బాగా నవ్వుకునే సినిమా ఇది. డైరెక్టర్ సంతోష్ గారు చాలా సెన్సిబుల్ గా ఈ సినిమాను తీశారు. ఏప్రిల్ 19న మంచి ఓపెనింగ్స్ వస్తాయని భావిస్తున్నా".

నిర్మాత మహీధర్ రెడ్డి మాట్లాడుతూ.."చాలా ప్యాషనేట్ గా ఈ సినిమా చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఆర్టిస్టులందరూ చాలా బాగా చేశారు. డైరెక్టర్ సంతోష్ ప్రాణం పెట్టి చేశారు. 19న థియేటర్లలో ఈ సినిమా చూడండి. అందరూ ఎంజాయ్ చేస్తారు."

నిర్మాత దేవేష్ మాట్లాడుతూ..."నేను నిర్మాతగా కాకుండా ఒక ఆడియన్ గా ఈ సినిమా చూశా. చాలా బాగా వచ్చింది. యాంకర్ సుమ గారిని కిడ్నాప్ చేశాక ఇంకా కాన్ఫిడెన్స్ పెరిగింది. అందరూ ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని అనుకుంటున్నా."

డైరెక్టర్ సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ.."ఈ సినిమా గురించి చెప్పాలంటే.. ఏ సినిమా చేయాలన్నా నిర్మాతలు.. డైరెక్టర్, నటీనటులను నమ్మాలి. కానీ ఇలాంటి సినిమా చేయాలంటే ఇంకా ఎక్కువగా నమ్మాలి. ఎందుకంటే ఇది కన్ఫ్యూజ్ కిడ్నాప్ డ్రామా. దానికి ఒక చిన్న థిన్ లైన్ ఉంటుంది. ఆ లైన్ దాటితే ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారు. అలా అయితే ప్రాబ్లం అవుతుంది. అందుకే నా మీద నమ్మకం ఉంచిన నిర్మాతలకు హ్యాట్సాఫ్ చెప్తున్నా. నేను ఏ క్యారెక్టర్ కు ఎవరు కావాలని రాసుకున్నానో వాళ్లందరినీ ఇచ్చారు. మాలాంటి చిన్న సినిమాకు ఎంతో సపోర్ట్ చేస్తున్నవాళ్లకు థ్యాంక్యూ. కీడాకోలాతో చైతన్యరావు నిరూపించుకున్నారు. మిగతావాళ్లంతా ఎంత ఫన్ చేస్తారో నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2 గంటల 10 నిమిషాల సినిమా ఇది. ఇందులో ఫస్ట్ 25 మినిట్స్ క్యారెక్టర్స్ గురించి చెప్పడానికి తీసుకున్నా. ఆ టైమ్ తప్ప మిగతా టైమ్ అంతా నవ్వుతూనే ఉంటారు. ఈ సినిమా బాగుంటే ప్రేక్షకులందరూ ఇంకో పదిమందికి చెప్పండి. బాగా లేకపోతే వద్దని చెప్పండి. ఈ నెల 19న థియేటర్లలో మా సినిమాను చూసి ఆదరించండి."

హీరోయిన్ శ్రద్ధాదాస్ మాట్లాడుతూ.."కొంచెం గ్యాప్ తర్వాత నేను ఒక తెలుగు సినిమా చేశా. గ్లామర్ పరంగా కాకుండా నటనకు స్కోప్ ఉన్న సినిమా ఇది. ఇందులో నా క్యారెక్టర్ సినిమా మొత్తం ఉంటుంది. నా కోసం ఈ పాత్రను రాసిన డైరెక్టర్ సంతోష్ గారికి థ్యాంక్యూ. ఇందులో కొంచెం సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. ఇలాంటి నిర్మాతలు ఉంటే ప్రతి ఒక్కరికీ చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. సునీల్, హర్ష, చైతన్యతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. వాళ్ల కామెడీ టైమింగ్ ను మ్యాచ్ చేయడం చాలా కష్టం. కానీ నేను కొంచెం ట్రై చేశా. ఈ సినిమాను ఏప్రిల్ 19న అందరూ థియేటర్లలో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నా".

చీఫ్ గెస్ట్ ప్రముఖ నిర్మాత, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ గారు మాట్లాడుతూ.."నిర్మాత మహీధర్ నాకు 20 ఏళ్ల నుంచి ఫ్రెండ్. మేమిద్దరం సియాటెల్‌లో ఉండేవాళ్లం. మేము అక్కడ సినిమా చూడాలంటే వేరే ప్రాంతానికి వెళ్లి చూసేవాళ్లం. అయితే చిరంజీవి గారి స్టాలిన్ సినిమా నుంచి సియాటెల్‌లో మహీధర్ సినిమాలు రిలీజ్ చేయడం స్టార్ట్ చేశారు. అంత ప్యాషన్ ఉన్న మహీధర్ కచ్చితంగా ఒక మంచి సినిమా తీశారని నమ్ముతున్నా. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నా. ఈ సినిమా పని చేసిన ప్రతి ఒక్కరికీ ఆల్ ది బెస్ట్".

హీరో చైతన్య రావు మాట్లాడుతూ.."ఎక్కడో కరీంనగర్‌లో మధ్య తరగతి కుటుంబంలో పుట్టి మంచి పేరు తెచ్చుకుని మంచి సినిమా చేయాలనుకుని చేస్తున్నా. ఎప్పటికైనా నా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ కి సుమ గారు యాంకరింగ్ చేయాలని అనుకున్నా. ఈ రోజు చేశారు. ఇది పెద్ద సక్సెస్ గా భావిస్తున్నా. 300పై చిలుకు సినిమాలు చేసి 90శాతం సక్సెస్ రేట్ ఉన్న సుమ గారు మా సినిమా చేయడం మాకు గౌరవం. మా సినిమా కూడా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా.

నిర్మాతలు మహీధర్, దేవేష్ నిజంగా అద్భుతమైన నిర్మాతలు. ఎంతో బిజీగా ఉన్న ఆర్టిస్టులందరినీ తీసుకొచ్చి సినిమా చేయడం చాలా కష్టం. మా డైరెక్టర్ అక్కడే ఫస్ట్ సక్సెస్ అయ్యారు. ఈ సినిమాతో మన ఇండస్ట్రీకి ఇంకో మంచి డైరెక్టర్ రాబోతున్నాడు. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉంది. టీమ్ అందరికీ థ్యాంక్యూ. ఇది చిన్న సినిమా కాదు.. కాన్సెప్ట్ బేస్డ్ ఫిల్మ్. ఏప్రిల్ 19న థియేటర్లలో ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయండి. ఫ్రెండ్స్‌తో చూడాల్సిన సినిమా ఇది. అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందని నేను బలంగా నమ్ముతున్నా. అందరూ మా సినిమాను ప్రమోట్ చేయండి".

తారాగణం: సునీల్, శ్రద్ధా దాస్, చైతన్య రావు, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖ వాణి, సమీర్, గుండు సుదర్శన్ , జబర్దస్త్ అప్పారావు, టార్జాన్ , గడ్డం నవీన్, తోటపల్లి, మధు, జబర్దస్త్ రోహిణి

# 'అఖండ - 2' సన్నాహాలు మొదలయ్యాయి



బాలకృష్ణ షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి రాజకీయ ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎన్నికల వేడి తగ్గాక కె.ఎస్.రవీంద్ర(బాబీ) సినిమా షూటింగ్‌లో పాల్గొంటారు. ఇదిలావుంటే..

బాలయ్య నెక్ట్స్ సినిమాపై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. బోయపాటి దర్శకత్వంలోనే బాలయ్య ఓ పొలిటికల్ సినిమా చేయనున్నట్టు కూడా ఓ వార్త ప్రస్తుతం మీడియా సర్కిల్‌లో వినిపిస్తున్నది. అయితే.. ఆ వార్తలన్నింటికీ చెక్ పెడుతూ దర్శకుడు బోయపాటి.. క్లియర్ అప్‌డేట్ ఇచ్చేశారు.

ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ 'ఎన్నికలు అయిపోయిన తర్వాత 'అఖండ–2'పై అధికారిక ప్రకటన ఉంటుంది. దైవభక్తి మన జీవితంలో భాగం. దాన్ని తెరపై జనానికి నచ్చేలా చూపిస్తే తప్పక ఆదరణ లభిస్తుంది అనడానికి 'అఖండ' ఓ నిదర్శనం.

పసిబిడ్డ.. పకృతి.. పరమాత్మ నేపథ్యంలో 'అఖండ' తీశాం. సీక్వెల్‌లో వీటితోపాటు సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం కూడా ఉంటుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ కూడా మొదలైంది' అని తెలిపారు. అంటే.. మరోసారి 'అఖండ'గా బాలయ్య విశ్వరూపం చూడబోతున్నామన్నమాట.

# విష్ణు మంచు 'కన్నప్ప' షూట్‌లో అడుగు పెట్టిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'భక్త కన్నప్ప'లోకి బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ జాయిన్ అయ్యారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు. మంచు విష్ణు ఈ సినిమాను భారీ ఎత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది. ఇప్పటికే న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో రెండు భారీ షెడ్యూల్స్‌ను కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైద్రాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఆల్రెడీ ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇక తాజాగా ఈ మూవీ షూటింగ్ సెట్‌లోకి బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు అక్షయ్ కుమార్‌కు మోహన్ బాబు, విష్ణు మంచు గ్రాండ్‌గా స్వాగతాన్ని పలికారు. ఇక ప్రస్తుతం అక్షయ్ కుమార్ మీద సీన్లను చిత్రీకరించనున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. కన్నప్ప సినిమాను పాన్ ఇండియాగా అన్ని భాషల్లోనూ విడుదల చేయబోతోన్న సంగతి తెలిసిందే. కన్నప్ప కథను అందరికీ తెలియపర్చే విధంగా కామిక్ బుక్స్‌ని కూడా రిలీజ్ చేయగా.. వాటికి మంచి స్పందన వచ్చింది.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన 'హరిహర వీరమల్లు' టీం




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఏపీలో ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. అయితే ఎన్నికల కంటే ముందు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు పవన్.

ఇందులో ఒకటి హరిహర వీరమల్లు . జాగర్లమూడి క్రిష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఏపీ ఎన్నికల అనంతరం మళ్లీ షూటింగ్‌లో జాయిన్ కానున్నాడు పవన్. అయితే చాలా రోజుల తర్వాత ఈ సినిమా నుంచి కొత్త అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.

నేడు శ్రీరామ నవమి. ఈ సందర్భంగా టాలీవుడ్ నుంచి కొత్త అప్‌డేట్‌లు వస్తుండగా.. హరిహర వీరమల్లు టీం కూడా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. జై శ్రీరామ్ శ్రీరామనవమి శుభాకాంక్షలతో మీ ముందుకు 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అంటూ చిత్రయూనిట్ రాసుకోచ్చింది. పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# వినూత్న కథతో 'సిల్క్ శారీ'



వాసుదేవ్ రావు, రీవా చౌదరి, ప్రీతీ గోస్వామి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సిల్క్ శారీ'. టి.నాగేందర్ దర్శకుడు. కమలేష్ కుమార్, రాహుల్ అగర్వాల్ హరీష్ చండక్ నిర్మాతలు.

మంగళవారం ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.

దర్శకుడు మాట్లాడుతూ 'నిజ జీవితంలో జరిగిన ఓ ఆసక్తికరమైన సంఘటన ఆధారంగా ఈ సినిమా తీశాను. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా మెప్పిస్తుంది. కథానుగుణంగా చక్కటి టైటిల్ కుదిరింది' అన్నారు. వినూత్నమైన ప్రేమకథా చిత్రమిదని హీరో వాసుదేవ్ రావు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సనక రాజశేఖర్, సంగీతం: వరికుప్పల యాదగిరి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**